ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

బుధవారం | 29 -04-2026 | పేజీలు : 16

## చెడు అలవాట్లతో భవిష్యత్తు నాశనం చేసుకోవదు



- యువతకు పిలుపునిచ్చిన ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి
- ముగిసిన నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రీమియర్ లీగ్ పోటీలు

9 పేజీలో...

# బంకుల్లో 'నిల్' బ్లాక్‌లో 'ఫుల్'

-ఇది కొరత కాదు,కృత్రిమ సంక్షోభం.

-బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు పెట్రోల్,డీజిల్ అమ్మకాలు





15 పేజీలో...

కొత్తగూడెం ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు కనిపించడం ఇప్పుడు సాధారణ దృశ్యంగా మారింది.వాహనదారులు గంటల తరబడి క్యూల్లో నిలబడి చివరికి ఖాళీ చేతులతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్యోగులు, విద్యార్థులు,అత్యవసర పనులతో బయలుదేరిన ప్రజలు ఇంధనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే ఇదే సమయంలో బ్లాక్ మార్కెట్‌లో పెట్రోల్ అధిక ధరలకు లభిస్తోందన్న ఆరోపణలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది.బంకులలో "నిల్" అంటున్న ఇంధనం బయట ఎలా "ఫుల్"గా దొరుకుతోంది?అనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.ఇది సహజ కొరత కాదని,కొందరు లాభాపేక్షతో సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం అనే అనుమానం బలపడుతోంది.

## రాయపోల్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

- పదేళ్లల్లో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు
- రెండేళ్లలో గ్రామానికి 1147 రేషన్ కార్డులు, 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం
- ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.4 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం

8 పేజీలో...

## యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్ డే' అవగాహన సదస్సు..
- మాదకద్రవ్యాల ముప్పుపై యువత అప్రమత్తంగా ఉండాలి.
- వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు.
- కూకట్‌పల్లి ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ప్రతిజ్ఞ.

5 పేజీలో...



## నారా లోకేష్ అంటే పెట్టుబడులు, అభివృద్ధి



- వైఎస్సార్సీపీ అంటే హత్య రాజకీయాలు !

వి కోట విలేఖరిని హత్య చేయడం బాధిస్తోంది...

టిడిపి రాష్ట్ర సీనియర్ నేత డాక్టర్ కోడూరు బాల సుబ్రహ్మణ్యం

8 పేజీలో...



## ధాన్యం కొనుగోలు కేంద్రంపై

# కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

### - రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రక్రియ నిర్వహించాలి

### - అధికారులకు కఠిన ఆదేశాలు

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 28 టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రంలో కొనసాగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించిన ఆయన, రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం స్వీకరిస్తున్నారా అన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతం నిర్ధారణ కోసం ఉపయోగిస్తున్న మాయిశ్చర్ మీటర్ పనితీరును స్వయంగా పరిశీలించారు. తేమ శాతం కొలతలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే పరీక్షించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలో రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కొనుగోలు కార్యక్రమం రైతులకు నేరుగా లాభం చేకూర్చే విధంగా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

# గత రెండు రోజులుగా హుస్నాబాద్ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ డీజిల్ లేక నో స్టాక్ బోర్డులు

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు రైతుల ఆవేదన



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పెట్రోల్ పంపుల్లో పెట్రోల్, డీజిల్ సరఫరా లేక నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్నాయని వాహనదారులు, రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ పెట్రోల్ కొరత లేదని తగినంత స్టాక్ ఉందని పెట్రోల్ బంకులకు సరఫరా చేస్తున్నామని చెప్తుంటే,ఒకవైపు ప్రకటనలు చేస్తుంటే హుస్నాబాద్ లోనే కాకుండా పెట్రోల్ బంకులుఉన్న గ్రామాలలో కూడా గత రెండు రోజుల నుండి పెట్రోల్ పంపుల్లో డీజిల్ పెట్రోల్ లేక నో స్టాక్ బోర్డులు పెడుతుంటే జిల్లాసరఫరాల అధికారుల పర్యవేక్షణ ఏమైందని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోని డీజిల్ పెట్రోల్ కొరత లేకుండా చూడాలి కానీ తమకేమి పట్టనట్లు స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారని దీంతో రియల్ పెట్రోల్ కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు పేర్కొంటున్నారు. రైతులకు వరి కోతలు మరియు వడ్లు తీసుకుపోయేందుకు డిజిల్ లేక అవస్థలు పడుతున్నామని రైతులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు హుస్నాబాద్ లో రెవెన్యూ మరియు పౌరసరఫరా అధికారులు దృష్టి సారించి డీజిల్ మరియు పెట్రోల్ కొట్ట లేకుండా చూడాలని వాహనదారులు రైతులు కోరుతున్నారు.

# పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతపై నిరసన

### సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) డిమాండ్




టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 28 : జిల్లాలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సిపిఐ ఎంఎల్ (న్యూ డెమొక్రసీ) మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లిలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ---జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం ఇంధన ధరలు లీటరుకు రూ. 30 వరకు పెరుగుతాయనే ప్రచారం నేపథ్యంలో, కొంతమంది డీలర్లు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అధికారులు రాష్ట్రంలో ఇంధన కొరత లేదని చెబుతున్నప్పటికీ, పలు పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులతో కనిపించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందని విమర్శించారు. ఈ ప్రచారాలపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, నిజానిజాలను వెల్లడించి, ఎలాంటి కొరత లేకుండా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించకుండా పర్యవేక్షణ పెంచాలని, సరిపడ ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జా, ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచంద్, భానోతు వెంకటరాము, కొడెం రవి, బోడ మంగీలాల్, ఆంబోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారికి ప్రముఖులచే కానుకలు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఏప్రిల్ 28:- నిజామాబాదు జిల్లా పూర్వ అల్లకొండా(బాల్కొండ) లో 524 సంవ త్సరాలనుండి కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి ఆలయా అభివృద్ధికి ప్రముఖులచే కానుకలు సమ ర్పించారని ఆలయ పూజారి శ్రీ శ్రీ శ్రీ బి. కృష్ణ రావు జోషి తెలిపారు. అమ్మవారి సేవలో జగిత్యాల జిల్లా మెట్పల్లి వాస్తవ్యులు ధనాల కోట,విజయ నర్సిగ్ రావు,రూ,, 3500/-,చెన్నై లో ఉంటున్న చిత్రల రోహిణి విశవేశ్వర రావు రూ, 500/-, బాల్కొండ లోని మదర్ థెరిసా స్కూల్ రామ లక్ష్మి సుబ్బారెడ్డి కుటుంబం ద్వారా రూ, 1011/ -, బాల్కొండ కు చెందిన నిజామా బాదు లో ఉంటున్న బ్రహ్మ రౌతు వసుధ, దేవేందర్, కోడల్లు సాయి కీర్తి,వరుణ్, ప్రసన్న, తరుణ్ కుటుంబం ద్వారా రూ,1116/-, వెల్పూర్ లో ప్రిన్సిపాల్ గ పనీ చేస్తున్న గోలి విజయ, సుదర్శన్ ద్వారా రూ, 1000/-, సంక్షేమ గురుకులాల్లో సూపరింటెండెంట్ గ పనీ చేస్తున్న శ్రీమతి ఒ శ్రీ కే. వీణ రాణి,కే. రాజేందర్ రెడ్డి, రూ,1000/-మరియు మే నెల 01 న వివాహ సందర్బంగా అమ్మవారికి అన్నప్రసాదం కోసం రూ,, 3500/- అంద జేశారు. నిర్మల్ కస్బకు చెందిన నాంపల్లి శ్రీలత, శ్రీనివాస్ వర్మ (ఫారెస్ట్) రూ,, 1116/-,బి. నర్సింగ్ రావు గంగారాం బాల్కొండ రూ,,250/- ఆదిలా బాద్ కు చెందిన పోలకొండ హరికృష్ణ రూ,,500/-,
ఆదిలాబాద్ కు చెందిన పోలకొండ వేణుగోపాల్
రూ,,500/-ఇబ్రహీంపట్నం, చెందిన పోలకొండ పవన్
రూ,,500/-నిర్మల్ కు చెందిన నాంపల్లి దశరథ్ రూ,,1100/-పాటు బాల్కొండకు చెందిన బ్రాహ్మ రౌతు మణెమ్మ, మాణె రావు మణెమ్మ, బి. ఆర్. నర్సింగ్ రావు,బి. ఆర్. శిరీష శ్రవణ్ కుమార్,సంయుక్త,సాత్విక, బి. ఆర్.పావని సుధా లింబెష్,బి. ఆర్.ప్రణతి,నరేష్ కుమార్, సమీక్ష కుటుంబం ద్వారా అమ్మ వారికి రూ 17,800/- విలువ 1మాసం మీద, గురిజెన్నర ముక్కు పోగు,అందజేశారు. బాల్కొండబకు చెందిన ఉట్నూర్ శంకర్ కుటుంబం ద్వారా 50 కిలోల బియ్యం, అలాగే బాల్కొండ లోని చౌకే సుధారాణి, కిషన్ గారు కుటుంబం ద్వారా 25 కే. జి. బియ్యని అంద జేశారని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు తెలియ జేశారు.

దేశంలోనే 4 వ ఆలయం

భారత దేశంలో మొట్ట మొదటి శ్రీ నిమిషం బదేవి ఆలయశీ నైమిషరణ్యంలోని మేకల పర్వతం పైన ఉద్భవించిందని 2 వ ఆలయం కర్ణాటక రాష్ట్రం గంజాం కావేరి నది ప్రక్కన ఉందని, 3 వ ఆలయం ఆంధ్రప్రదేశ్ తుంగభద్ర నది సమీపంలో కర్నూర్ లో ఉందని ఇక 4 వ ఆలయశీ బాల్కొండ లో 524 సంవత్స రాలనుండి కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి ఆలయ మని "అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏ బాల్కొండ ఆలయంలో నిత్య నైవేద్య పూజలని "అగమ శాస్త్ర" ప్రకారం రమే పూజలు నిర్వహిస్తు న్నరు. ఇది ఇలా ఉ ఒడగ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన శ్రీ నిమిషంబ దేవి అలయాల్లో ఉన్న విగ్రహాలు అన్ని కొన్నవే అని వీటికి చరిత్ర అంటూ లేదని,కొన్ని ఆయా ఆలయాల్లోని నిర్వా హాకులు కొన్ని మీడియా వాళ్ళతో చేతులు కలిపి ఆలయాల్లోని కొన్న విగ్రహాలకు విశేష అలంకరనాలతో హంగు అర్భాటం తో లేనిదీ ఉన్నట్లు, భక్తుల్ని మభ్యపెట్టుతు అయోమయానికి గురి చేస్తూ న్నారని ఒక విధంగా చెప్పాలంటే " డబ్బుతో కూడిన ఆలయంగా మారుస్తూ ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.

బాల్కొండ ఆలయ విశిష్టత

బాల్కొండ లో కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి ఆలయానికి ఎక్కువ వచ్చే భక్తులు కుటుంబంలో కలహాలు,దుష్ట శక్తుల పీడ గ్రహితులు, సంతానం, వివాహం కాలేని స్త్రీ మూర్తులు, ఉద్యో గాలు చేస్తూన్న వారిలో ఆటంకాలు, ప్రమోషన్ రాక పోవడం లాంటి సమస్యలతో బాధపడుతూ ఉన్న భక్తు లందరూ ఈ ఆలయానికి వచ్చి 11 ప్రదక్షిణాలు చేస్తే తమ మొక్కులను " కొబ్బరి కాయలతో మొక్కు రూపంలో ఆలయంలో కట్టుకుంటే సమస్యలు మూడు వారాల్లో తీరుతాయని భక్తుల మొక్కులు తీరిన తర్వాత 108 మార్లు అమ్మ వారి చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రతి నెలలో మొదటి శుక్రవారం రోజున ఆలయంలో అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని ఆలయ పూజారి బి. కృష్ణ రావు వివరించారు.

శుభ కార్యాయాలకు నిలయం

నిజామాబాదు జిల్లా భీంగల్ కు చెందిన బ్రహ్మ రౌతు సుజాత, రాధాకిషన్ కుమారుడు వివాహం కావడం లేదని బాల్కొండ లో కొలువై ఉన్న అమ్మ వారి ఆలయానికి 3 వరాలపాటు వచ్చి వేడుకొనగా వారి కుమారుడైన తరుణ్ కుమార్, అనిత వివాహం ఈ నెల 30 న శ్రీ నిమిషంబ ఆలయంలో జరుగుతుందని ఆలయ సేవకులు బి.గంగాధర్ తెలిపారు.

ఈ క్షేత్రానికి ఎలా చేరుకోవాలి

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ - నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది. అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు. పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.



## పోగొట్టుకున్న 11 మొబైల్ ఫోన్లు అందజేత... ఎస్సై శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట, ఏప్రిల్ 28, విజన్ ఆంధ్ర : పాపన్నపేట మండల కేంద్రంలో ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.మంగళవారం ఠాణాలో వారికి ఫోన్లు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్ పరిధిలో 509 ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

## ప్రజల ముంగిట 'సంకల్ప యాత్ర'.. మోదీ పాలనపై వెల్లువెత్తుతున్న ఆదరణ!

గాజులరామారం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన 'సంకల్ప యాత్ర' విజయవంతంగా కొనసాగుతోంది. గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి నేతృత్వంలో జరుగుతున్న ఈ యాత్ర మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండ వద్ద శేషగిరి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ప్రధాని మోదీ పాలనపై ప్రజల్లో భరోసా

'గడపగడపకు భారతీయ జనతా పార్టీ' నినాదంతో సాగుతున్న ఈ యాత్రలో భాగంగా రావుల శేషగిరి ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సామాన్యులకు ఏ విధంగా మేలు చేస్తున్నాయో వివరించారు. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని, మోదీ పాలనపై ప్రతి గడపలోనూ నమ్మకం కనిపిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సమస్యల గుర్తింపు – పార్టీ కార్యకర్తల ఉత్సాహం

కాలనీల్లోని స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రజల ఆశీస్సులు తీసుకుంటూ ముందుకు సాగుతున్న ఈ యాత్రలో బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, శివానంద్, శారద, రమాదేవి, శ్రీధర్, మహేష్, సాకేత్, లక్ష్మణ్, శ్రీనివాస్, నవీన్, బాలకృష్ణ, వేణు, చందు, నగేష్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, భాస్కర్, చిన్న మురళి, మహేందర్ రెడ్డి, రావుల పృథ్వీ, కోకకోల శ్రీనివాస్, భరత్ కుమార్, పాలవలస రవి, చరణ్, రామారావు, వెంకటేష్, కార్తీక్, సిద్ధి రాములు తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలి
- మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత
- చింతల్ సర్కిల్ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం చింతల్ సర్కిల్ పరిధిలోని ఆదర్శ నగర్ కమ్యూనిటీ హాల్‌లో చింతల్, రంగారెడ్డి నగర్, రోడా మేస్త్రి నగర్, జగద్గిరిగుట్ట, గిరి నగర్ డివిజన్ల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.

సంక్షేమ పథకాలే విజయానికి బాటలు

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డుల జారీ, పేదలకు సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధాప్య పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.

మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం

రాబోవు గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అన్ని డివిజన్ల నాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, స్థానిక సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. "ప్రజాక్షేత్రంలో కష్టపడి పనిచేసే వారికే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కుతుందన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా, వ్యక్తిగత బేధాలను పక్కన పెట్టి కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం అందరూ ఏకతాటిపై నిలబడాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జై రామ్, కృష్ణ గౌడ్, జహంగీర్, మోటి శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట రమణ, రమేష్ మంజుల్కర్, కాజా బాయ్, షాకీర్, రమణారెడ్డి, మధుసూదన్, బండారి నారాయణ, మల్లం శీను, బలరాం, తోకల శీను, వరమ్మ, శ్రావణ్, పద్మ, లావణ్య, శ్యామల అఖిల్, శ్రీకాంత్ గౌడ్, సలీం, రెహమాన్, చోటు, రాకేష్, అరుణ్ తో పాటు ఐదు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైన్స్ షాపుల్లో 'నిల్' డ్రామా...



సిండికేట్ గోదాముల్లో ఫుల్ స్టాక్ దందా..!

- ఎంఆర్పీకి మించి దోపిడీ..అధికారుల మౌనం, సిండికేట్ దూకుడు"
- ఒక్క బీరు ?250..నిబంధనలు పక్కన... సిండికేట్ ముందు ప్రభుత్వం బలహీనమా?"
- మద్యం మాఫియా మితిమీరింది... గ్రామాలన్నీ బెల్ట్ షాపుల మయం"
- యువతను టార్గెట్ చేసిన మద్యం దందా.."
- వైన్స్‌లో 'స్టాక్ లేదు'... బెల్ట్ షాపుల్లో బ్లాక్ మార్కెట్.."
- అధికారులు చూడరా? టేకులపల్లిలో మద్యం అక్రమ దందా బహిరంగం..

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 28 :టేకులపల్లి మండలంలో మద్యం విక్రయాలపై తీవ్రమైన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి, మద్యం దుకాణాల యాజమాన్యాలు సిండికేట్‌గా మారి వినియోగదారులను బహిరంగంగా దోచుకుంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలో ఉన్న వైన్ షాపుల్లో కావాలనే స్టాక్ లేదని చెప్పి, వినియోగదారులను బెల్ట్ షాపులకు మళ్లించడం సాధారణంగా మారింది. ముఖ్యంగా ఎండాకాలంలో చల్లటి బీరు కోసం వచ్చిన వారికి "స్టాక్ లేదు... బెల్ట్ షాపులకు వెళ్లండి" అనే సమాధానం ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. అయితే అదే సమయంలో బెల్ట్ షాపుల్లో మాత్రం పూర్తి స్థాయిలో మద్యం అందుబాటులో ఉండడం అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల కథనం ప్రకారం, లైట్ బీర్ 180 విలువ గల బీరు ?240, స్ట్రాంగ్ బీర్ 190 విలువ గల బీరు 250 వరకు అమ్మబడుతోంది. ప్రతి బాటిల్‌పై సుమారు 60 నుండి 70 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. ఇది బహిరంగ దోపిడీ అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో నాలుగు లైసెన్స్ పొందిన మద్యం దుకాణాలు ఉన్నప్పటికీ, యాజమాన్యాలు కుమ్మక్కై మూడు దుకాణాల్లో మాత్రమే రిటైల్ విక్రయాలు నిర్వహిస్తూ, నాలుగవ దుకాణాన్ని పూర్తిగా బెల్ట్ షాపుల సరఫరా కేంద్రంగా మార్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడి నుంచి భారీగా మద్యం సరఫరా చేసి, అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది.36 గ్రామాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ప్రతి గ్రామంలో డజన్ల సంఖ్యలో బెల్ట్ షాపులు నడుస్తుండటం వల్ల ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం అందుబాటులో ఉంది. ఉదయం నుంచి అర్ధరాత్రి దాకా నిరంతరం మద్యం విక్రయాలు సాగుతున్నాయి. దీని వల్ల చిన్న పెద్ద అనే తేడా లేకుండా మద్యం వినియోగం పెరిగిపోతోంది.

ప్రత్యేకంగా యువతపై ఈ ప్రభావం ఎక్కువగా పడుతోంది. మైనర్లకు మద్యం విక్రయం నిషేధం ఉన్నప్పటికీ, బెల్ట్ షాపుల ద్వారా వారికి సులభంగా మద్యం అందుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీల పేరుతో, ఫ్రెండ్ సర్కిల్స్‌లో మద్యం సరఫరా చేస్తూ యువతను ఆకర్షిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మద్యం సరఫరా మరింత సులభమైంది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి యాప్‌ల ద్వారా డబ్బులు తీసుకుని, లొకేషన్ షేర్ చేస్తే నేరుగా ఇంటి దగ్గరికి లేదా పార్టీ స్థలానికి మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ విధానం అక్రమ దందాకు కొత్త రూపం తీసుకువచ్చింది. ఇక ఈ పరిస్థితులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల మద్యం మాఫియా మరింత బలపడిందని అంటున్నారు.ఈ దందా కారణంగా కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వ్యసనం వల్ల కుటుంబాలు ఆర్థికంగా కూలిపోతున్నాయని, గృహ హింస ఘటనలు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు నష్టపోయాయని, మరింత మంది మహిళలు వితంతువులుగా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ష్యూరిటీ పేరుతో పింఛన్ నిలిపివేత..

### బ్యాంక్ ముందు బాధితుడి ఆందోళన

చౌటకూర్ ఏప్రిల్ 28 ( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో ష్యూరిటీ వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బొమ్మరెడ్డిగూడెం తాండకు చెందిన రాములు, చౌటకూర్ గ్రామానికి చెందిన బేగరి రాములుకు లోన్‌కు ష్యూరిటీగా సంతకం చేసినట్లు తెలిపారు. అయితే అప్పు తీసుకున్న వ్యక్తి రుణాన్ని చెల్లించకపోవడంతో, ష్యూరిటీగా ఉన్న రాములుపై బ్యాంక్ మేనేజర్ మాధవరెడ్డి ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాములుకు వచ్చే వృద్ధాప్య పింఛన్ డబ్బులను క్రాఫ్ట్ లోన్ కింద సర్దుబాటు చేస్తూ ఇవ్వడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు సంబంధం లేని రుణం కారణంగా పింఛన్ నిలిపివేయడం అన్యాయమని పేర్కొంటూ బ్యాంక్ ఎదుట నిరసనకు దిగాడు. ప్రభుత్వం రుణమాఫీలు చేస్తుందనే నమ్మకంతో అప్పు తీసుకున్న వ్యక్తి చెల్లింపులు చేయకపోవడంతో, ష్యూరిటీగా ఉన్న తనపై భారం పడిందని రాములు వాపోయాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, బాధితుడికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## హున్సా సొసైటీ ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం...

బోధన్, ఏప్రిల్23 (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మార్క్ ఫెడ్ సౌజన్యంతో హున్సా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం సంఘ పీఏసీ అధికారి అరుణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ల చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హున్సా సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఖాజాపూర్ సర్పంచ్ నాగయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు రవి, ఇల్తెపు శంకర్, రావుబా గంగాధర్, ముర్గె శంకర్, వినోద్ బాబా, అశోక్ గౌడ్, చిద్రపు అశోక్, సాలూర రవి, ఏఈవో సంధ్య, సీఈఓ హన్మంత్ రావు, రైతులు పాల్గొన్నారు.

## పాత మురికి కాలువ తొలగించకుండానే పాతదానికే నిర్మిస్తున్నట్లు పైపైన మెరుగులు

### - నాసిరకంగా నిర్మిస్తున్న సదరు కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 13వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులచే సంపతి రాజిరెడ్డి ఇంటి నుండి నాగారం రోడ్డు వరకు నూతన మురికి కాలువ నిర్మాణం కొరకు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో వారం రోజుల కింద శంకుస్థాపన చేశారు.పనులు కూడా ప్రారంభించారు.కాని పాతది తీసివేసి కొత్తగా నిర్మించాల్సిన మురికి కాలువను పాతది తొలగించకుండా,పాత మురికి కాలువకు కొత్తగా నిర్మిస్తున్నట్లు ఒకపక్క పాతదానికే పూత గంధం పూస్తున్నారని కాలనీ వాసులు తెలిపారు.ఈ సందర్భంగా మంచిగానే ఉన్న మురికి కాలువకు ఒక పక్కముత్తానికే పైపూత లాగా పూసి బిల్లులు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మురికి కాలువ నిర్మాణం చేపడుతున్న దానిపై అధికారుల పర్యవేక్షణ కూడా లేదని సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మిస్తుంటే అధికారులకు తెలిసిన కూడా చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే సదరు కాంట్రాక్టర్, సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాల ని మొత్తం పాత మురికి కాలువ తొలిగించి నూతనముగా మురికి కాలువను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. 0 హుస్నాబాద్ లోని 13వ వార్డులో పాత మురికి కాలువ కు కొత్తగా పూత గంధం పూస్తున్నారని బీజేపీ గ్రామీణ మండల మాజీ అధ్యక్షుడు వడ్డేపల్లి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు.మంచిగానే ఉన్న మురికి కాలువకుపై పూత లాగా పూసి బిల్లులు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని నూతనంగా మరియు కాలువ కొత్తగా నిర్మించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా నాసిరకంగా నిర్మాణం చేపడుతున్న సదరు కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.పాత మురికికాలువ తొలగించి నూతనంగా నిర్మించాలని అధికారులను కోరారు.

# జనగణనలో కొత్త మార్పు..

### - స్వయంగా వివరాల నమోదు అవకాశం

బెల్లంపల్లి, ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర : భారతదేశ గృహ లెక్కల జనగణన--2027 (జవఅంబం 2027)లో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా స్వీయ గణన (ూవశ్రీట జుఅబఎవతీఛ్‌అశీఅ) విధానాన్ని ప్రారంభించింది. ఈ విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు.
బెల్లంపల్లి మండల ఎమ్మార్వో లావుడ్య కృష్ణ, బెల్లంపల్లి ఎంపీడీవో తెలిపిన సమాచారం ప్రకారం, ముందుగా https://se.census.gov.in వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్ నమోదు చేసి ూూ ద్వారా లాగిన్ కావాలి. అనంతరం కుటుంబ అధిపతి వివరాలతో పాటు కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉ ంటుంది. ఇందులో గృహానికి సంబంధించిన సౌకర్యాలు, ఆస్తులు తదితర అంశాలపై సుమారు 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే ఇంటి స్థానం (+వశీ-ూశీఛ్‌అశీఅ)ను మ్యాప్‌లో గుర్తించి నమోదు చేయడం తప్పనిసరి అని అధికారులు తెలిపారు.
అన్ని వివరాలు పూర్తి చేసి ఖీఱఅఱరష్ట్రీ ూబఎఎఱ్ చేసిన తర్వాత ప్రత్యేకమైన ూజు ×ఐ కేటాయించబడుతుంది. ఈ ఐడీని భద్రపరచుకోవాలని సూచించారు.
తదుపరి దశలో ప్రభుత్వ నియమిత ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చి నమోదు చేసిన వివరాలను ధృవీకరిస్తారు. ఈ సమయంలో ూజు ×ఐ చూపించాల్సి ఉంటుంది.
ప్రజలు సమయానికి సరైన వివరాలు నమోదు చేయాలని, తప్పు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

## నేడు విద్యుత్ అంతరాయం



నస్పూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటవరకు సీతారాంపల్లి, నస్పూర్ టౌన్ 11 కెవి ఫీడర్లో సీతారాంపల్లి రోడ్ వైన్డింగ్ మరమ్మత్తుల కారణంగా సీతారాంపల్లి విలేజ్, పటేల్ కాలనీ, మల్లికార్జున నగర్, కీర్తి వాటర్ ప్లాంట్ ఏరియా, పోషన్న కాలనీ, కాకతీయ హిల్స్, ఉమామహేశ్వర్ కాలనీ, పద్మావతి టౌన్షిప్, వినాయక టౌన్షిప్, రాజరాజేశ్వర టౌన్షిప్, వెంకటేశ్వర టౌన్షిప్, తిరుమల టౌన్షిప్, శ్రీరామ్ యాడ్ బ్రిక్సెస్, కోల్డ్ రీఫాం ప్రశాంత్‌నగర్ గల ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ నస్పూర్ ఏఈ కే. రామచందర్ తెలిపారు.

# ప్రజల మనిషి.. ప్రగతికి వారధి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద



### - కుత్బుల్లాపూర్ నివాసంలో ప్రజాప్రతినిధులు, నేతల సందడి

### - వినతులకు సానుకూల స్పందన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం


కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారమే శ్వాసగా పనిచేసే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ నివాసం మంగళవారం జనసంద్రమైంది. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా క్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయనను ఉదయం కుత్బుల్లాపూర్ లోని తన కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.

అభిమాన నీరాజనం:
జనం మెచ్చిన నేతగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే వివేకానంద్ ని కలిసేందుకు నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తరలివచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంతో పాటు కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు తమ ప్రాంతాల్లో జరిగే శుభకార్యాలకు, సామాజిక కార్యక్రమాలకు హాజరుకావాల్సిందిగా ఆయనకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

సమస్యలపై తక్షణ స్పందన:
వివిధ సంక్షేమ సంఘాల సభ్యులు (=ఔౄ) కాలనీల్లోని డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రతి విన్నపాన్ని సావధానంగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్య అంశాలు:..ప్రజా ప్రాధాన్యం
కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, వారి సమస్యలకు భరోసా కల్పించారు. అభివృద్ధి బాట: కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. కార్యకర్తల ఉత్సాహం: ఎమ్మెల్యే నిరంతరం అందుబాటులో ఉండటం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే జడ్పిటిసి బరిలో - గుడిపూడి నరసయ్య....



కారేపల్లి,ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే జడ్పీటీసీ రేసులో గుడిపూడి నర్సయ్యను వరిగణలోకి తీసుకోవాలని గేట్ కారేపల్లి గ్రామ ప్రజలు అభ్యర్థిస్తున్నారు. కారేపల్లి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన గుడిపూడి నర్సయ్య 1982లో నందమూరి తారక రామారావు ఆశయాలకు ఆకర్షితులై టీడీపీ పార్టీలో చేరి,అప్పటి నుంచి ఎలాంటి పదవులను ఆశించకుండా నిబద్ధతతో ప్రజా సేవలో కొనసాగుతున్నారు.2022లో కాంగ్రెస్ పార్టీలో చేరిన నర్సయ్య పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారు.ప్రస్తుతం ఆయన వయసు సుమారు 70 సంవత్సరాలు ఇంతకాలం ప్రజలకు,పార్టీకి చేసిన సేవలను గుర్తించి,ఇప్పటికైనా ఆయనకు తగిన గుర్తింపు లభించాలని గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు,ఆయన కుమారుడు గుడిపూడి తిరుమలరావు స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసి ఈ విషయాన్ని వినమ్రంగా వివరించాలనే ఉద్దేశంతో ఉన్నారనీ విశ్వసనీయ సమాచారం.కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే,గుడిపూడి నర్సయ్యని జడ్పీటీసీ అభ్యర్థిగా నిలపవలసిందిగా గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తపరిచారు.

# అర్హులకు 2బీహెచ్‌కే ఇండ్లు త్వరితగతిన అందిస్తాం: కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి ఏప్రిల్ 28 విజన్ ఆంధ్ర అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని 2బీహెచ్‌కే ఇండ్లను బెల్లంపల్లి ఏమార్వో కృష్ణ అధికారులతో కలిసి పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో అర్హులైన వారికి ఇండ్లు త్వరితగతిన కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరం

సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను రికార్డులతో సరిపోల్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్,..! ఆపరేషన్ ముస్కాన్..!

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై అవగాహనా పలిమెల ఎస్ఐ జె రమేష్..!

మహాదేవపూర్ ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం కామన్ పల్లిలో పలిమెల ఎస్ఐ జె రమేష్, పోలీస్ సిబ్బందితో మంగళవారం రోజున ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిపించకుండా పోయిన పిల్లలను గుర్తించి, రక్షించి వారి కుటుంబాలకు చేర్చే ఆపరేషన్ స్మైల్ మరియు అనాథలు, భిక్షాటనలో ఉన్న మరియు బాల కార్మిక వ్యవస్థలో చిక్కుకున్న చిన్నారులను రక్షించి పునరావాసం కల్పించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల లక్ష్యాలు మరియు ప్రాముఖ్యత గురించి వివరించి అలాగే బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలను తెలియజేసి, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికై పాటు పడమని కోరడం జరిగింది మరియు బాల కార్మికుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు చురుకుగా



పాల్గొని, పిల్లల రక్షణ మరియు వారి హక్కుల పరిరక్షణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సమాజంలో పిల్లల భద్రత, విద్య మరియు సంక్షేమం కోసం పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయబడింది.

# తాడిచర్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పై శిక్షణ కార్యక్రమం

మల్హర్, ఏప్రిల్ 28 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన ఈ సదస్సులో రైతులు, కృషి సఖులు, గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ శిక్షణలో మండల వ్యవసాయ అధికారి శ్రీజ, షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మాణికుమార్, గ్రామ సర్పంచ్ బండి స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి పృధ్వీ మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సురం స్వప్న, రామీడి సమత పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల అతి వినియోగం వల్ల నేల సారం తగ్గిపోవడమే కాకుండా, ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చని, రైతులు రసాయన సాగును వీడి సేంద్రియ పద్ధతుల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ

**- రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రియ సాగు వైపు మళ్లాలని రైతులకు సూచనలు**



ద్రావణాల తయారీ విధానాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. గ్రామీణ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో కృషి సఖులు కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమ ముగింపులో రైతులకు ఎన్ఎంఎన్ఎఫ్ కిట్ల పంపిణీ చేశారు. భవిష్యత్తులో సేంద్రియ సాగును మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్ డే' అవగాహన సదస్సు..
- మాదకద్రవ్యాల ముప్పుపై యువత అప్రమత్తంగా ఉండాలి.
- వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు.
- కూకట్‌పల్లి ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ప్రతిజ్ఞ.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): నేటి యువత వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కూకట్‌పల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ (రాపూ) వై. నాగేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం కూకట్‌పల్లిలోని సిద్ధార్థ డిగ్రీ పీజీ కళాశాలలో 'యాంటీ డ్రగ్ డే' (లాతఅ-ణతీబన్ర ఋఖ) సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల నిరోధంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌స్పెక్టర్ నాగేందర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. సరదాగా మొదలయ్యే అలవాట్లు జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తాయని, డ్రగ్స్ వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక గౌరవం కూడా దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో విద్యార్థుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.

ముప్పును ముందే గుర్తించాలి

కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్ (రాజూ×) రష్మిత మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే లేదా మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందంతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎక్సైజ్ శాఖ వారు తీసుకుంటున్న ఈ చొరవను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎస్ హెచ్ ఓ (రాపూ) సిబ్బంది, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత...



బోధన్, ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ అద్వర్యంలో స్థానిక పోలీసులు పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లో గల సాయి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో పిడిఎస్ బియ్యం అక్రమంగా కల్గి ఉన్నారనే సమాచారం మేరకు సోమవారం రాత్రి దాడి చేయడం జరిగిందని పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. సివిల్ సప్లై డీటీ హనుమాన్లు పంచనామా నిర్వహించి ఒక లారీ ని, అందులో గల పిడిఎస్ ధాన్యం, మిల్లులో గల పిడిఎస్ ధాన్యం ఇల్లీగల్ గా కల్గి ఉండటంతో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 193క్వింటాల్ల ధాన్యాన్ని లారీని సీజ్ చేసినట్లు వివరించారు. ఈ దాడిలో ఏసీపీ మస్తాన్ అలీ, ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్హెచ్ఓ, సీసీఎస్ సీఐ, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా పిడిఎస్ బియ్యం కల్గియున్న రవాణా చేసిన కఠినమైన చర్యలు తీసుకోవడశీ జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

## మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగురాలికి ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 28: కుత్బుల్లాపూర్‌కు చెందిన ఆశ అనే మైనారిటీ యువతి పుట్టుకతోనే కుడి చెయ్యి చిన్నగా ఉండటంతో చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తోంది. రోజువారీ పనుల్లో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న ఆమెకు సహాయం అందించేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ కీలక పాత్ర పోషించారు. సమస్య తెలుసుకున్న వెంటనే స్పందించిన శివకృష్ణ, భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి, ఆశకు ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్ అందేలా చర్యలు తీసుకున్నారు. శివకృష్ణ చొరవతో జరిగిన ఈ సహాయం వల్ల ఆశ జీవితంలో కొత్త వెలుగు కనిపించింది. ఆమె రోజువారీ పనులు సులభంగా చేసుకునే పరిస్థితి ఏర్పడింది. హౌఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో ఇంకా ఇలాంటి అవసరంలో ఉన్నవారు చాలామంది ఉన్నారని, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగ మహిళలకు విద్య, ఉపాధి, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే అశ పెళ్లికి ఆర్థిక సాయం చేయవలసిందిగాహౌ వికలాంగుల అందరి తరపున మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను మీహౌమెరుగు శివకృష్ణ

ఈ కార్యక్రమంలోహౌభారత్ వికాస్ కేంద్రం ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర మరియు కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్టు నాగరాజు, జినుక రఘు సంధ్య , టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు

# తాడిచర్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పై శిక్షణ కార్యక్రమం

## – రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రియ సాగు వైపు మళ్లాలని రైతులకు సూచనలు – ఎన్ ఏం ఎన్ ఎఫ్ కిట్ల పంపిణీ

మల్హర్, ఏప్రిల్ 28 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన ఈ సదస్సులో రైతులు, కృషి సఖులు, గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ శిక్షణలో మండల వ్యవసాయ అధికారి శ్రీజ, షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మాణికుమార్, గ్రామ సర్పంచ్ బండి స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి పృథ్వీ మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సురం స్వప్న, రామీడి సమత పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల అతి వినియోగం వల్ల నేల సారం తగ్గిపోవడమే కాకుండా, ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చని, రైతులు రసాయన సాగును వీడి సేంద్రియ పద్ధతుల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. గ్రామీణ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో కృషి సఖులు కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమ ముగింపులో రైతులకు ఎన్ఎంఎన్ఎఫ్ కిట్ల పంపిణీ చేశారు. భవిష్యత్తులో సేంద్రియ సాగును మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# పదో తరగతి విద్యార్థులు అధైర్యపడొద్దు - యుఎస్ఎఫ్ఐ

**-ఫలితాలు ఎలా ఉన్నా మనోధైర్యంతో ముందుకు సాగాలి**

**-విద్యార్థులకు అండగా ఉంటాం:**

**పదో తరగతి ఫలితం ఒక ముగింపు కాదు.. అది మరో కొత్త అధ్యాయానికి ఆరంభం. ఆత్మవిశ్వాసమే మీ ఆయుధం!.. యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): నేడు విడుదల కానున్న పదవ తరగతి ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఫలితాలను స్వీకరించాలని యుఎస్ఎఫ్ఐ (ఖాళీ×) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు కీలక సూచనలు చేశారు.

తప్పుడు నిర్ణయాలు వద్దు – ప్రాణం విలువైంది

పరీక్షల్లో ఆశించిన ఫలితాలు రాకపోయినా లేదా ఫెయిల్ అయినా విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యల వంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని చంద్రకాంత్ కోరారు. "ఒక పరీక్షా ఫలితం మీ జీవితాన్ని నిర్ణయించలేదు. ఓటమి గెలుపుకు తొలిమెట్టు మాత్రమే. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి" అని ఆయన హితవు పలికారు.



తల్లిదండ్రుల పాత్ర కీలకం..

ఈ క్లిష్ట సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకుండా వారికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లల మార్కుల కంటే వారి భవిష్యత్తు, ప్రాణం ముఖ్యమని గుర్తించాలి. ఫలితాలు తక్కువగా వస్తే మందలించకుండా, ధైర్యం చెప్పి ప్రోత్సహించాలి అన్నారు. తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు.

నిరంతరం విద్యార్థుల పక్షాన యుఎస్ఎఫ్ఐ

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, వారిని చైతన్యపరచడంలో యుఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుంటుందని చంద్రకాంత్ స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా, మానసిక ఒత్తిడి ఎదురైనా తాము అండగా ఉంటామని, విద్యార్థుల సంక్షేమమే తమ సంఘం ప్రధాన ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలి

**– హామీల అమలుకు ఉద్యమం చేస్తాం.**

**- ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు**

విజన్ ఆంధ్ర , షాద్ నగర్ ఏప్రిల్ 28 :-- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గ సమావేశం స్థానిక యూనివర్సల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు హాజరై మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఆయన విమర్శించారు. మొత్తం రూ. 3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో పోల్చితే ప్రస్తుత బడ్జెట్‌లో కూడా ఎలాంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల



సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో వికలాంగుల వాటాను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు చేయూత పెన్షన్లను పెంచడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రజాపాలనలో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, పరిమిత సంఖ్యలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రకటించడం సరైంది కాదన్నారు. బాలభరోసా వంటి పథకాలకు నిధులు కేటాయించకపోవడం వల్ల వాటి అమలు సందిగ్ధంలో పడిందని తెలిపారు. వికలాంగులకు అవసరమైన సహాయ పరికరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా వికలాంగుల హక్కులకు సంబంధించిన చట్టాల అమలులో విఫలమవుతోందని ఆరోపించారు. ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ... జిల్లాలో వికలాంగులకు అందాల్సిన సహాయ పరికరాలు, స్వయం ఉపాధి రుణాలు అందడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు స్పందించడం లేదని, ప్రతి నెలా ఇవ్వాల్సిన పెన్షన్ల పంపిణీ ఆలస్యమవుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలలో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొఘదటి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ కమిటీని ఏర్పాటు చేయగా, మధునాల యాదయ్య, తుంపల్లి రవీందర్, ఏడమా మురళీధర్ రెడ్డి, శంకర్, నెహ్రూ, మనిలా, కుసుమ, జెసిక, గౌసియా తదితరులు సభ్యులుగా ఎంపికయ్యారు.

## బీజేపీ పురాతన భావనానికి కొత్త హంగులు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 29: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ లో గల భారతీయ జనతా పార్టీకి ఎన్నో ఏళ్ల చరిత్ర గలదని, నూతన హంగులతో పార్టీ కార్యాలయాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ అధ్యక్షులు వంశీరెడ్డి తెలిపారు. పార్టీ కార్యాలయ పునఃనిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఈ కార్యాలయానికి సీనియర్ నాయకులు, సీనియర్ కార్యకర్తలు చందాలు వేసుకుని వారి యొక్క సహాయంతో నూతన హంగులతో నిర్మాణం చేపట్టి త్వరలోనే పార్టీ ముఖ్య నాయకులతో ఓపెనింగ్ చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరం నుండి నిరుపయోగంలో ఉండడంతో ఇక్కడ ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు.

## తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా

### -కబ్జా కి గురైన స్థలాన్ని పరిశీలించిన హైడ్రా ఇన్స్పెక్టర్ సైదులు

### -మరోసారి వార్తల్లోకెక్కిన శ్లోకా కన్వెన్షన్ హాల్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర ) రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం,ఆదిభట్ల సర్కిల్ కొంగర కలాన్ ప్రాంతంలో శ్లోక కన్వెన్షన్ హాల్ యాజమాన్యం 388,389,390 లలో 1348 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని సోమవారం హైడ్రా ప్రధాన కార్యాలయంలో భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా ఇన్స్పెక్టర్ సైదులు మంగళవారం పరిశీలించారు.కబ్జా కి గురైన స్థలం దాదాపు 10 కోట్ల విలువ ఉంటుందని ఫిర్యాదుదారులు తెలిపారు.

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు--సురేఖ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సాయి భోజన్

బెల్లంపల్లి ఏప్రిల్ 28 విజన్ఆంధ్ర : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు--సురేఖ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్ అన్నదానం నిర్వహించారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, ఆయన కుమారులు ఇమ్రాన్, సల్మాన్ సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలు, డయాలసిస్ రోగులు, అన్నార్తులకు భోజనం పంపిణీ చేశారు.

ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్--రాజేశ్వరి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొడ్డున సతీష్, సభ్యులు,జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి, దాతలు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ టౌన్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ బాయ్ హైకోర్టు న్యాయవాది ఇమ్రాన్ సల్మాన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్ సీనియర్ కాంగ్రెస్ ఎక్స్ ఎంపీటీసీ



వెంకటలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ శివ భోగ శ్రావణ్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డాక్టర్ సాహిత్య , స్టాఫ్ నర్సులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## సింగరేణి సంస్థను కాపాడండి:సిఐటీయు

### సింగరేణి సంరక్షణకై--మొండి బకాయిలు వెంటనే చెల్లించాలి:సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు)డిమాండ్..

గోదావరిఖనిరూరల్,ఏప్రిల్,28(విజన్ఆంధ్ర)సింగరేణి కాలరీస్ సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలని, జెన్కో(టిజిజెన్కో) ట్రాన్స్కోసంస్థలు చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ,మంగళవారం హైదరాబాద్ విద్యుత్ సౌదా వద్ద సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు)ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు,అనంతరం యూనియన్ నాయకులు(టిజిజెన్ సిఓ)ఛైర్మన్&మేనేజింగ్ డైరెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు మాట్లాడరు.?ఆర్థిక సంక్షోభంతో సింగరేణి సంస్థలో సుమారు 40,000 మంది శాశ్వత ఉద్యోగులు,27,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్న సింగరేణి సంస్థ నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది.కార్మికుల జీతభత్యాలు,సంక్షేమ పథకాలు,కనీస పనిముట్లు,ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో బొగ్గు ఉత్పత్తికి కీలకమైన హెవీ ఎక్విప్మెంట్ మిషనరీ,డీజిల్ డోజర్లు,భూగర్భగనులలో ఎల్ హెచ్ డి మిషనరీలు కొనుగోలుకు కూడా నిధుల కొరత ఏర్పడటం శోచనీయం,డబ్బులు లేక సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని,రక్షణని గాలికి వదిలేయాల్సిన పరిస్థితి నెలకొందిఅని,భారీగా పేరుకుపోయిన బకాయిలు, 2014 నుండి ఇప్పటివరకు విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన బకాయిలు,46,000 కోట్లకు చేరుకున్నాయి.ఇప్పటివరకు జన్కోనుండి రూ.19000 కోట్లు బకాయిలు,ట్రాన్కో నుండి 27000 కోట్లు బకాయి ఉన్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత రెండేళ్లలోనే(2023-25) వరకు 10,000 కోట్లు పెరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంఅని అవినీతి ప్రభుత్వం అని దుయ్యబట్టారు,ప్రభుత్వ గ్యారెంటీతో బొగ్గు సరఫరా చేసిన సింగరేణికి,ఇతర ప్రభుత్వ సంస్థలైన జెన్కో,ట్రాన్స్కోల నుండి బకాయిలు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది,ఒక ప్రభుత్వ సంస్థను కాపాడటానికి మరో సంస్థ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు: డిమాండ్లు(టిజిజెన్కో),ట్రాన్స్కో నుండి రావాల్సిన.46,000 కోట్ల బకాయిలను వెంటనే వడ్డీతో సహా చెల్లించాలి.సింగరేణి కార్మికుల సంక్షేమానికి,సంస్థ అభివృద్ధికి ఆటంకం కలగకుండా నిధులు విడుదల చేయాలి.బ్యాంకుల వద్ద అప్పులు తెచ్చే పరిస్థితి నుండి సంస్థను విముక్తి చేయాలని పేర్కొన్నారు,?ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్,రాష్ట్ర అధ్యక్షులు మందా నర్సింహారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి,ఆర్టీ-టూఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు బానోత్ వినయ్ లు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అధ్యక్ష కార్యదర్శులతో పాటు నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ సంస్థ పై ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం కేసు

హైదరాబాద్ : నమ్మకద్రోహం, డిజిటల్ ఆస్తుల దుర్వినియోగం, ప్రాజెక్ట్ హ్యాండోవర్‌కు అడ్డంకులు సృష్టించినందుకు ట్రాన్సాక్షన్ అనలిస్ట్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ తో పాటు ఎండీ, సీఈవో శ్రీనివాసరావు కాటూరిపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. దీనికి సంబంధించి ఐటీ ఒ కమ్యూనికేషన్స్ శాఖలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఇఎస్డీ) విభాగం, ట్రాన్సాక్షన్ అనలిస్ట్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పై సెంట్రల్ క్రైమ్ స్టేషన్ లో కేసు పెట్టింది. ఎకనామిక్స్ అఫెన్స్ వింగ్ కు చెందిన ఏసీపీ ఏ. రామ్ రెడ్డి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, చట్టబద్ధ ప్రాజెక్ట్ హ్యాండోవర్‌ను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం వంటి తీవ్ర ఆరోపణలపై నమోదు చేయబడింది.

కేసు పూర్వాపరాలు : ట్రాన్సాక్షన్ అనలిస్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (ఇత్రుఅయిఖఅశఅ ాఅఖశ్రీఎరం ×అఅఖు ాఇా్ ోం.) సంస్థను 2017 జనవరిలో జారీ చేసిన వర్క్ ఆర్డర్ ద్వారా రాష్ట్రానికి చెందిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధి, నిర్వహణ కోసం నియమించారు. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం సుమారు రూ. 70 లక్షలు అభివృద్ధి, అమలు ఖర్చులుగా చెల్లించడంతో పాటు, అమల్లోకి వచ్చిన తర్వాత ప్రతినెల నిర్వహణ చార్జీలు కూడా చెల్లించింది.

ఒప్పంద నిబంధనల ప్రకారం, కాలపరిమితి ముగిసిన తరువాత ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం డేటా, సోర్స్ కోడ్ తో పాటు డిజిటల్ ఆస్తులపై పూర్తి హక్కులు తెలంగాణ ప్రభుత్వానికి చెందాలి. అయితే

నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ సంస్థ పై ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం కేసు

### కాలపరిమితి ముగిసినా కొత్త సంస్థకు డేటా బదిలీ చేయకుండా అడ్డంకులు.

### సీసీఎస్ లో కేసు నమోదు, దర్యాప్తు వేగవంతం

మూడు సార్లు (2018 నుంచి 25 వరకు) అవే నిబంధనలతో పొడగింపు పొందిన ఈ సంస్థ కాలపరిమితి మే 31, 2025తో ముగిసింది. కొత్త సంస్థ ఎంపిక కోసం పారదర్శక టెండర్ ప్రక్రియను ప్రభుత్వం పిలిచింది. దీనిలో పర్వా ఇండియా కన్సల్టింగ్ అండ్ సర్వీసెస్ కంపెనీ (ాబతీ-జఅవఎ ×అఅఖు జశీఅంబ్రీఅఅన్ల ఖఅఅ ాావతీజఅఎవం ాా్ా) సంస్థ ఎల్ 1 గా ఎంపికైంది. ట్రాన్సాక్షన్ అనలిస్ట్స్ సంస్థ కూడా ఈ టెండర్‌లో పాల్గొని, నిబంధనలను అంగీకరించింది. అయితే టెండర్‌లో విఫలమైన తర్వాత, సంస్థ తన వైఖరిని మార్చి సహకరించకుండా వ్యవహరించడం ప్రారంభించింది.

తప్పుడు యాజమాన్య పత్రాలతో ప్రభుత్వానికి చెందిన డేటాను తమదిగా చెప్పే ప్రయత్నం చేసింది. కొత్త సంస్థకు హ్యాండోవర్ ప్రక్రియను ప్రారంభించినప్పటికీ, పదేపదే ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించింది. అలాగే నిధుల దుర్వినియోగంతో పాటు, యూజర్ డేటాను తమ ప్రైవేట్ అప్లికేషన్‌కు మళ్లించే ప్రయత్నం చేసింది.

టెండర్ నిబంధనల ప్రకారం కొత్త సంస్థకు డేటా అందిస్తామని ముందుగా ఒప్పుకున్నా, తరువాత ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఈ సంఘటనలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తూ, ప్రజా ఆస్తులను రక్షించేందుకు, చట్టపరమైన చర్యలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి సీసీఎస్ లో కేసు నమోదు చేసింది.

కేసు దర్యాప్తులో భాగంగా, ట్రాన్సాక్షన్స్ సంస్థకు చెందిన ప్రస్తుత, మాజీ ఉద్యోగులందరికీ చట్టపరమైన నోటీసులు జారీ చేశారు. సంస్థలో చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ గా పనిచేస్తున్న ఎం. శ్రీనివాసులును ఏప్రిల్ 25న పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ఇతర నిందితులైన సంస్థ ఎండీ, సీఈవో శ్రీనివాస రావు కాటూరి, ప్రాజెక్ట్ మేనేజర్ కిరణ్ కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని సమాచారం. వారిని కూడా పట్టుకునేందుకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు.

ఈ విషయాన్ని ఐటీ శాఖ ప్రభుత్వానికి నివేదించగా, ఒప్పంద నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడం, భవిష్యత్ టెండర్ల నుంచి బ్లాక్‌లిస్టింగ్ చేయడం, నష్టపరిహారం వసూలు చేయడం లాంటి చర్యలు ట్రాన్సాక్షన్స్ సంస్థపై పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వ కార్యకలాపాలను దెబ్బతీసే ఎలాంటి సంస్థలపైనా కఠిన చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ & కమ్యూనికేషన్స్ శాఖ స్పష్టం చేసింది.

# రాయపోల్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

- పదేళ్లల్లో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు
- రెండేళ్లలో గ్రామానికి 1147 రేషన్ కార్డులు, 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం
- పార్టీలో చేరిన వారికి, కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుంది
- ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.4 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర ) : రాయపోల్ గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో రూ. 4 లక్షల రూపాలయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన శ్రీశైలం మమత, పలువురు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామానికి 1147 రేషన్ కార్డులు, 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించారు. త్వరలో 60 ఇందిరమ్మ ఇళు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవ్వడం హర్షణీయం అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత పదేళ్ల కాలంలో గత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. గ్రామంలోని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం చేరికతో స్థానికంగా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న మద్దతు రాబోయే రోజుల్లో నియోజకవర్గ రాజకీయాల్లో కీలకమార్పు నాంది పలుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, కొత్తకుర్మ శివకుమార్, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, మాజీ సర్పంచ్ పాశం అశోక్ గౌడ్, ముకునూర్ సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తా

రాయపోల్ గ్రామాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకే తాము గ్రామాభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతామని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని అన్నారు. గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులు వెచ్చించి, గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని సర్పంచ్ కోరారు.

# నారా లోకేష్ అంటే పెట్టుబడులు, అభివృద్ధి

- వైఎస్సార్సీపీ అంటే హత్య రాజకీయాలు !

వి కోట విలేఖరిని హత్య చేయడం బాధిస్తోంది...

టిడిపి రాష్ట్ర సీనియర్ నేత డాక్టర్ కోడూరు బాల సుబ్రహ్మణ్యం

తిరుపతి, ఏప్రిల్ 28 : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అంటే రాష్ట్రంలో పెట్టుబడులు, అభివృద్ధి లక్ష్యమని, వైఎస్ఆర్సిపి అంటే హత్య రాజకీయాలు, భూమాఫియా బెదిరింపులు రౌడీయిజంతో గత ఐదేళ్ల కాలంలో పాలన సాగించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పెట్టుబడులు పోలవరం ప్రాజెక్టు పురోగతి కొత్త రైల్వే ప్రాజెక్టులు రైల్వే జోన్ ఏర్పాటు చేయడం జాతీయ రహదారుల విస్తరణ ఆరు లైన్లో జాతీయ రహదారులు ఐటీ కంపెనీల పెట్టుబడులతో రాష్ట్ర భవిష్యత్తును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో స్కిల్ డెవలప్మెంట్ స్టార్టప్ ఎకో సిస్టం , డిజిటల్ అభివృద్ధి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు.

వీకోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్ మోహన్ హత్యను తీవ్రంగా ఖండించిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం...

వీకోట మండల ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని దారుణంగా హత్య చేయడానికి తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు ఇది పెద్ద దెబ్బగా ప్రకటించాల్సిన అంశం అని ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

# 700 సర్వే నెంబర్లు భూమిని చదును చేసి ప్లాట్లు ఇవ్వాలి

## రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

హైదరాబాద్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : 700 సర్వే నెంబర్లు భూమిని చదును చేసి ప్లాట్లు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మంగళవారం ఆర్డీఓ కృష్ణారెడ్డి కి వినపత్రం అందించారు. సిపిఎం , పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సమస్యల పరిష్కారం కై రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై ఆర్డిఓ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ సిపిఎం పోరుబాట సందర్భంగా పట్టణంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని ప్రజలకు సంబంధించిన వ్యక్తిగత సమస్యలు అదేవిధంగా మౌలిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నేడు మంగళవారం రోజు ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాము పట్టణంలోని 700 సర్వే నెంబర్లు పట్టాలి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న అనేకమంది పేదలు ఇండ్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారని అదేవిధంగా చాలీచాలని ఇంటిలో సమస్యలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికలకు ముందు అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు



ఇస్తామని హామీ ఇచ్చిందని వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని వెంటనే అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలుగా పెన్షన్లు లేకపోవడం వలన వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే అర్హత కలిగిన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు., పట్టణంలో మౌలిక వసతులు కల్పించడం లో కూడా ప్రభుత్వం అధికార యంత్రాంగం విఫలమైందని పట్టణంలోని 35 వార్డులలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు అందించలేకపోతుందని దాని స్థాయిని పెంచడం వలన జిల్లావ్యాప్తంగా ప్రజల వైద్య అవసరాలు తీసే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఆర్డిఓ కృష్ణారెడ్డి గారికి మెమోరాండం ఇచ్చారు భవిష్యత్తులో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుంటే ప్రజలందరినీ సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్యవర్గ సభ్యులు గంధమల మాతయ్య బందెల ఎల్లయ్య వనం రాజు పట్టణ నాయకులు బర్ల వెంకటేష్ వల్దాస్ అంజయ్య చింతల శివ కొత్త లలిత ఈర్ల రాహుల్ వెంకటేష్ రియాజ్ తాళ్ల పెల్లి శివ మన్నె రాజు కన్య బోయిన అరుణ ఇక్కుర్తి కళావతి సోమయ్య నాయకులు సిపిఎం తదితరులు పాల్గొన్నారు

# కిశోర బాలికలకు అవగాహన..

- బాల్య వివాహాల నిర్మూలనకు బాటలు
- తహసీల్దార్ కె రవి కుమార్
- తాడిచెర్లలో అవగాహన సదస్సు

మల్హర్, ఏప్రిల్ 28 విజన్ ఆంధ్ర : మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాడిచర్ల ఎంపీడీవో కార్యాలయంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డిడబ్ల్యూఓ మల్లీశ్వరి, మహదేవపూర్ సీడీపీఓ రాధికా రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ బండి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ.. బాలికలు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంఆర్వో రవికుమార్ మాట్లాడుతూ.. కిశోర బాలికలకు అవగాహన కల్పించడం ద్వారానే బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించగలమని పేర్కొన్నారు. ఏపీఎం హనుమంతరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ వయసులో అనవసర ఆకర్షణలకు లోనుకాకుండా తమ గోల్స్ సాధించడంపైనే దృష్టి పెట్టాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న చిరుధాన్యాలు, పల్లి పట్టీలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ మాట్లాడుతూ.. బాలికలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా 14 ఏళ్లు నిండిన వారు సర్వైకల్ క్యాన్సర్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చైల్డ్ లైన్ కేస్ వర్కర్ సాయిరాం ఆపద సమయంలో సంప్రదించాల్సిన 1098, 181, 100 హెల్ప్ లైన్ నంబర్ల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, సీసీలు, వీఓఏలు, అంగన్వాడీ టీచర్లు, పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొన్నారు.



# సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎ. రాధిక.

పరిగి, ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర ): ఖైదీలు సత్ప్రవర్తనను అలవార్చుకోవాలని వికారాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సివిల్ జడ్జి ఎ. రాధిక పేర్కొన్నారు. మంగళవారం పరిగి సబ్ జైలును సందర్శించి ఖైదీల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జైల్లో ఖైదీల రోజువారీ దినచర్య, వసతుల గురించి జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆమెకు వివరించారు. అనంతరం జైలు పరిసరాలు, బ్యారక్ ల నిర్వహణ, ఖైదీల ఆహార పదార్థాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పుల వలన మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులు కూడా క్షోభ పడతారని తెలిపారు. మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. జైలు నుండి విడుదల అయిన తర్వాత రెండవసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని కుటుంబం పైన బాధ్యతతో వ్యవరించాలన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ ను ఇవ్వడం మరియు బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. లాయర్ ను పెట్టుకునే ఆర్థిక స్థోమత



లేని ఖైదీలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్స్ వెంకటేష్, శ్రీనివాస్, గౌస్ పాషా మరియు జైలు సిబ్బంది విశ్వనాథరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సెలింగ్

నస్పూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): శ్రీరాంపూర్ ఏరియా వ్యాప్తంగా ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగుల క్వార్టర్స్ కౌన్సెలింగ్ మంగళవారం నిర్వహించారు. ఇప్పటికే క్వార్టర్లు కలిగి ఉండి క్రింది క్వార్టర్లు లేదా మంచి క్వార్టర్లు ఎంచుకునేలా చెంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సెలింగ్ నిర్వహించారు. నస్పూర్, గోదావరి కాలనీ, ఆర్కే 6 కాలనీ, టీచర్స్ కాలనీ, సీసీసీ టౌన్షిప్, కృష్ణకాలనీ, శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే 8 కాలనీ లో ఖాళీగా ఉన్న 416 క్వార్టర్లకోసం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు మధ్యాహ్నం 3 గంటలనుంచి కౌన్సెలింగ్ 5.30 గంటల వరకు నిర్వహించారు. 416 క్వార్టర్లలో 83 మంది ఉద్యోగులు తమకు నచ్చిన క్వార్టర్లను ఎంచుకున్నారు. ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణ రావు, డీజీఎం(సివిల్) ఆనందర్ కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పీఓ ప్రశాంత్,



సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ ల ఆధ్వర్యంలో సీనియారిటీ ఆధారంగా అత్యంత పారదర్శకంగా ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ జరిగిందని కౌన్సిలింగ్ పర్యవేక్షణ అధికారులు తెలిపారు.

# చెడు అలవాట్లతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

- యువతకు పిలుపునిచ్చిన ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి
- ముగిసిన నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రీమియర్ లీగ్ పోటీలు

నిజామాబాదు : యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, విద్యపై దృష్టి సారించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఏప్రిల్ 20 నుండి 28 వరకు జరగగా, ఇందులో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్బాల్, యోగా వంటి విభిన్న క్రీడలు నిర్వహించారు. మంగళవారం ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమం ఉమెన్స్ కళాశాల మైదానంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. యువతకు నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్, క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నగరంలో పెరుగుతున్న చెడు అలవాట్లు, ముఖ్యంగా రాత్రి సమయంలో జరిగే బెట్టింగ్ కార్యకలాపాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మంచి భవిష్యత్తు కోసం లక్ష్యంతో ముందుకు సాగాలని, తప్పుదారులు పట్టకూడదని యువకులకు సూచించారు. యువత జీవిత నిర్మాణ దశలో ఉన్నందున చెడు అలవాట్లకు లోనైతే భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. క్రీడలు, విద్య, మంచి ఆలోచనలతో జీవితాన్ని సానుకూల దిశలో తీర్చిదిద్దుకోవాలని సూచించారు. నగరంలో రాత్రి 11:30 తర్వాత జరుగుతున్న బెట్టింగ్ కార్యకలాపాలను అరికట్టాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పోలీస్ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువులతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు తమ కాలేజీ సమయాన్ని వృథా చేసుకోకుండా క్రీడల ద్వారా శారీరక సామర్థ్యం, మానసిక తేజస్సు, ఉత్సాహం మరియు సామాజిక చైతన్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలు, టూరిజం రంగాలకు అధిక ప్రాధాన్యత



ఇస్తోందని, నిజామాబాద్ జిల్లాలో రన్నింగ్ ట్రాక్స్, వాకింగ్ ట్రాక్స్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం క్రీడారంగానికి భారీగా నిధులు కేటాయించిందన్నారు.

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. తాను కూడా క్రీడల వల్లనే ఐపీఎస్ ఇంటర్వ్యూలో విజయాన్ని సాధించానని చెప్పారు. యువత మొబైల్ వ్యసనం, మత్తు పానీయాల నుండి దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఏప్రిల్ 20 నుండి 28 వరకు జరిగాయని, ఇందులో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్బాల్, యోగా వంటి విభిన్న క్రీడలు నిర్వహించడం విశేషమన్నారు. ఉమెన్స్ కళాశాల మైదానంలో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

"సే నో టు డ్రగ్స్ -- సే యెస్ టు స్పోర్ట్స్" అనే నినాదంతో యువత ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ శ్రీ శుభం ప్రకాష్ , రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి , నగర మేయర్ కూరగాయల ఉమారాణి, సుడా చైర్మన్ కేశ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సి టి సి ఎ సి పి లు సిఐలు ఎస్సైలు మరియు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, అడ్వకేట్ రాజేందర్రెడ్డి, ఎన్ ఎస్ సి నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కవిత రెడ్డి, కోశాధికారి సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శులు రజనీకాంత్, శిరీష్, శ్రీనివాస్ రె డ్డి, డాక్టర్ ఉష, డివైస్ వో పవన్ కుమార్, మల్లేష్ గౌడ్, మీసాల ప్రశాంత్, అజ్మత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వివరాలు :

క్రికెట్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్..దీపక్ కు. బెస్ట్ బ్యాట్స్మెన్ 36 బంతుల్లో 102 మాజీద్ లకు నగదు తో పాటు మిమ్మల్ని టూర్ అందజేశారు. బాస్కెట్బాల్ పోటీలో మొదటి స్థానం ప్రొడెన్సీ ఎన్ బి ఏ , ద్వితీయ స్థానం కాకతీయ ఎన్ బి తృతీయ స్థానం ఎన్ వి ఏ 3 కబడ్డీ మొదటి స్థానం రెంజల్ ప్రొడెన్సీ జట్టు, ద్వితీయ స్థానం అర్మూడ్, తృతీయ స్థానం ముషీర్ నగర్ ( నవ్య భారతి జట్టు)

క్రికెట్ విక్కీ లెవెన్ సుభాష్ గార్డెన్ జట్టు...



## పెట్రోల్ పంపులను తనిఖీ చేసిన ఎమ్మార్వో

లింగాల గణపురం ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం , జీడికల్ గ్రామంలో పెట్రోల్ పంపు లను లింగాల గణపురం మండల ఎమ్మార్వో , మండల అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయడం జరిగింది ప్రస్తుత రోజులలో పెట్రోల్ , డీజిల్ కొరత చాలా ఎక్కువగా ఉండటం వల్ల పెట్రోల్ వద్ద కులు తీరిన ప్రజానీకం దర్శనం ఇవ్వడంతో కొన్ని పెట్రోల్ బంకులు వారి వద్ద ఉన్న కూడా బంకులో ఎలాంటి పెట్రోల్ లేదు అని మూసి వేయడం జరుగుతుంది, అలా చేయడంవల్ల ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నా యి అని కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్నటువంటి పెట్రోల్ పంప్లను తనిఖీ చేయడం జరిగింది. వీటి పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ ఉండి కూడా పోయడం లేదని కొన్ని ఆరోపణల తనిఖీ చేయడం జరిగిందని వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక ఆఫీసర్ విజయకుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కొత్తకోట పిఏసిఎస్ చైర్మన్ గా దుగ్గిరెడ్డి నియామకం




కలసపాడు, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) కలసపాడు మండలం కొత్తకోట పిఏసిఎస్ చైర్మన్ గా టిడిపి యువ నాయకుడు కల్లూరి దుగ్గిరెడ్డి ని రాష్ట్ర టిడిపి నాయకులు గుర్తించి సహకార సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా నియమించారు ఈ సందర్భంగా టిడిపి నాయకుడు ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ మండలంలో నిజమైన టిడిపి కార్యకర్తలకు న్యాయం జరిగిందని ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తూ ఉండడంతో జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సహకారం కృషితో ఈ పదవి లభించింది అని, ఆయన అన్నారు, అనంతరం దుగ్గిరెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి, చెరుకూరు రవి, ప్రహ్లాద రెడ్డికి ఎంతో రుణపడి ఉంటానని, ఈ సందర్భంగా వారికి నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు , పోరుమామిళ్ల కలసపాడు మండలాల్లో టిడిపి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు

# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి

## - టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు.

నేలకొండపల్లి,ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సుకు జిల్లాలోనీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు పిలుపునిచ్చారు.

స్థానిక ఉన్నతపాఠశాల నేలకొండపల్లి సెన్సెస్ శిక్షణా తరగతుల నందు నందు పాల్గొని సదస్సుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. విద్య అందరికీ సమానంగా అందకుండా విధానాలు రూపొందిస్తున్న తున్నదని అవేదనవ్యక్తంచేశారు.విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిధులను కేటాయించడం లేదని, రేషనలైజేషన్ పేరుతో వందలాది ప్రభుత్వ పాఠశాల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నదని వాపోయారు. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం, విద్య అందరికీ సమానంగా అందడం కోసం,విద్య ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని నైబర్హుడ్ కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని



కోరుతూ టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ , అతిథిగా ప్రొఫెసర్ ఎం కోదండరాం హాజరుకానున్నారు. నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై విద్యాపరిరక్షణ కమిటీ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , "తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్ గారువిద్యా సదస్సులో ప్రసంగించనున్నారు.

## తాగునీటి బోర్డు వేయించేందుకు ఒకటవ వార్డులో స్థల పరిశీలన

బోనకల్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : బోనకల్ గ్రామంలో ప్రజల నీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకుంటుంది. బోనకల్ గ్రామంలోని మొదటి వార్డులో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు బోర్వెల్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బానోతు కొండ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన కొండ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రదేశంలో బోర్ వేయించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.స్థల పరిశీలన కార్యక్రమంలో ఎర్నెస్ట్ పాల్, గ్రామ పెద్దలు యార్లగడ్డ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో నీటి కొరతను పూర్తిగా నివారించేందుకు బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చొరవకు అభినందనలు తెలియజేశారు.

## తాగునీటి బోర్డు వేయించేందుకు ఒకటవ వార్డులో స్థల పరిశీలన

బోనకల్, ఏప్రిల్ 28( విజన్ ఆంధ్ర) బోనకల్ గ్రామంలో ప్రజల నీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకుంటుంది. బోనకల్ గ్రామంలోని మొదటి వార్డులో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు బోర్వెల్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బానోతు కొండ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన కొండ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రదేశంలో బోర్ వేయించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చాన స్థల పరిశీలన కార్యక్రమంలో ఎర్నెస్ట్ పాల్, గ్రామ పెద్దలు యార్లగడ్డ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో నీటి కొరతను పూర్తిగా నివారించేందుకు బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చొరవకు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రవాస దివాస్ దినోత్సవాన్ని ప్రభుత్వమే జరిపించాలి

## టిజి డబ్ల్యు డబ్ల్యు సి వ్యవస్థాపక ఆధ్యక్షులు కల్లెడ భూమయ్య

జన్నారం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రవాస దివాస్ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారి కంగా జరిపించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి (టిజి డబ్ల్యు డబ్ల్యు సి) వ్యవ స్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య అన్నారు. అం తర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం సందర్భం గా చనిపోయిన కార్మికులను స్మరించుకుందాం. బ్ర తికున్న కార్మికుని కోసం పోరాడదాం అనే నినాదం తో మంగళవారం రోజున జన్నారం మండలకేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు 3 సంవత్సరాలు గడుస్తున్న గల్ఫ్ కార్మికులకు ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు కాక గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం చేసిందేమీ లేదని అ న్నారు.



రాష్ట్రం ఏర్పడిన నుండి చనిపోయిన గల్ఫ్ కార్మికుల 1900 శవపేటికలకు పైగా రావడం జరి గిందని వారి కుటుంబాలను ప్రభుత్వామే ఆదుకో వాలని అన్నారు. అంతేకాకుండా గల్ఫ్ లో చనిపో యిన వారి కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్ గ్రేషియా కొన్ని కుటుంబలకు ఇచ్చినప్పటికీ ఇంకా ఇవ్వవల సిన మిగతా కుటుంబాలకు వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నుండే కాకుండా డిసెం బర్ 2023 ముందు కూడా చనిపోయిన కుటుంబా లకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశా రు.అదేవిధంగా గల్ఫ్ నుండి ఇంటికి తిరిగి వచ్చిన వలస కార్మికులకు కనీస అసరా ఇస్తూ వారిని ఆ దుకునే అవసరం ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నా రు. అదేవిధంగా గల్ఫ్ దేశాల జైళ్లలో మగ్గుతున్న భారతీయులు న్యాయ సహాయం కోసం ఎదిరిచూ స్తున్నారనీ వారి పట్ల కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి వారిని స్వదేశానికి తీసుకురావాలని అ న్నారు. ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికుల పట్ల చిన్నచూ పు చూస్తే గడపగడపకు వెళ్లి ప్రతి గల్ఫ్ కార్మికుల ను ఏకం చేసి పసుపు బోర్డు తరహాలో గల్ఫ్ బోర్డు ఎన్నారై పాలసీ కొరకై పోరాటానికి సిద్ధమౌతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షు లు సేపురి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగొం డ తిరుపతి, పెరుగు మల్లికార్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ కాసేట్టి తిరుపతి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహమ్మద్ హస్సన్, జన్నారం మండల అధ్యక్షులు మగిడి తిరుపతి, ప్రధాన కార్యదర్శి దుమ్మల్ల ఏల య్య, సత్తయ్య, వివిధ గ్రామాల గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## -- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్



యాదాద్రి ఏప్రిల్ 28 వలిగొండ (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న. స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నేడు జరుగు హలో విద్యార్థి చలో సీఎం ఇంటికి కార్యక్రమానికి తరలి వెళ్లనున్న విద్యార్థులను పోలీసులు తెల్లవారి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయమంటే అక్రమ అరెస్టు చేసి విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులను,యువత ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వారు మండిపడ్డారు.తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహచారి, కార్యదర్శి సుద్దాల సాయికుమార్ లను కూడా అరెస్టు చేశారు

# సెరిరాంరెడ్డిగూడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

చౌటకూర్ ఏప్రిల్ 28( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండలం లోని సెరిరంరెడ్డిగూడ రెవిన్యూ గ్రామంలో ఏప్రిల్ 28 రోజున కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెరిరంరెడ్డిగూడ మరియు బద్రి గూడ గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ నుండి వచ్చినటువంటి డాక్టర్ వాణిశ్రీ వరి వంగడాల స్పెషలిస్ట్ వివిధ రకాల సన్నాలు దొడ్డు రకాల సంబంధించినటువంటి వరి వంగడాలు గురించి చెప్పడం జరిగింది. డాక్టర్ నీలిమ నీటి యాజమాన్య స్పెషలిస్ట్ మాట్లాడుతూ నీటిని సక్రమంగా ఎలా వినియోగించుకోవాలి గురించి చక్కగా చెప్పడం జరిగింది.ఏ ఏ సమయంలో ఈ రకమైన తెగులు వస్తాయి వాటిని నివారించడానికి ఏ ఏ రకాల మందులు వాడాలి అని చెప్పడం జరిగింది. ముఖ్యంగా యూరియా ఒక ఎకరానికి ఎంత



మోతాదులో వాడాలి ఎన్ని సార్లు వాడాలి అనేదాని గురించి ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ ,ఏఈఓ దత్తు , భాస్కర్, వార్డు సభ్యులు మన్నే వినయ్ కుమార్, చింత ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, చింత మల్లేశం, చింత శివయ్య, మినీ రాములు, సాయిబాబా, బైరు కిష్టయ్య, తదితర రైతులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## - మెదక్ ఎంపీని కోరిన సర్పంచులు

దౌల్తాబాద్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించాలని దౌల్తాబాద్, గాజులపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, గాజులపల్లి సర్పంచ్ పంజ స్వామి, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణతో కలిసి ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు పూర్తిగా అందుబాటులో లేవని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలియజేసిన సర్పంచ్లు, వాటికి సంబంధించిన నిధులను కేంద్ర నిధుల



ద్వారా మంజూరు చేయాలని కోరారు. ఎంపీ రఘునందన్ రావు సమస్యలను సానుకూలంగా స్పందించి అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని భరోసానిచ్చినట్లు తెలిపారు.



# వడ్ల లారీ బోల్తా... తప్పిన పెను ప్రమాదం..

బోధన్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామం వద్ద వడ్ల లారీ బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. వడ్ల లారీ లోడుతో వస్తుండగా రాజన్న చౌరస్తా దగ్గర బోల్తా పడింది. వడ్ల సంచులు రోడ్డుపై పడి పోయాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ లారీలో ఇరుక్కొని పోవడంతో స్థానికులు గమనించి లారీ డ్రైవర్ను సురక్షితంగా బయటకు తీశారు. విషయం తెలుసుకున్న బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వడ్లను రోడ్డుపై నుండి తొలగింపజేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

# 50 కోట్ల సర్కారు భూమిని కాపాడిన 'అభిషేక్'

**కబ్జాకోరుల ఫోర్జరీ ప్లాన్ రివర్స్!**

**గజులరామారంలో రెండెకరాల భూమిపై కబ్జాకోరుల కన్ను..**

**'ప్రజావాణి'లో సామాజిక కార్యకర్త ఫిర్యాదుతో రంగంలోకి దిగిన యంత్రాంగం. నకిలీ 'భు భారతి' దరఖాస్తులు రద్దు!**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ భూములను మింగేయాలని చూసిన భూబకాసురుల పన్నాగం సామాజిక కార్యకర్త అప్రమత్తతతో బెడిసికొట్టింది. ఫోర్జరీ పత్రాలతో సుమారు రూ. 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని తమ ఖాతాలో వేసుకోవాలని చూసిన ఇద్దరు వ్యక్తుల కుట్రను పసిగట్టిన సామాజిక కార్యకర్త పి. అభిషేక్, అధికారులను అప్రమత్తం చేసి సర్కారు ఆస్తిని కాపాడారు.

అసలేం జరిగిందంటే..



గజులరామారం సర్వే నంబర్ 307లో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమి (గ్రాతీశీష్ట్రఅఎ్టవ ాఅర)పై అవిజే జేమ్స్, బుడాల అమర్ బాబు అనే వ్యక్తులు కన్నేశారు. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసేందుకు పథకం వేసి, ఫోర్జరీ పత్రాలను సృష్టించారు. నూతనంగా వచ్చిన 'భు భారతి' పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకుని, అప్లికేషన్ నంబర్లు 2600015571, 2600018369 ద్వారా తలా ఒక ఎకరాను తమ పేరిట మార్చుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు.

?అభిషేక్ ఫిర్యాదుతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం:

ఈ అక్రమ దరఖాస్తుల వ్యవహారంపై సమగ్ర సమాచారాన్ని సేకరించిన సామాజిక కార్యకర్త పి. అభిషేక్, సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' లో జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్కు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కాజేసేందుకు జరుగుతున్న ఫోర్జరీ పర్వాన్ని వివరించారు.

తక్షణ చర్యలు – దరఖాస్తులు రద్దు:

అభిషేక్ అందజేసిన ఆధారాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు, ప్రాథమిక విచారణలోనే ఆ పత్రాలు నకిలీవని తేల్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, ఆన్లైన్ లో ఉన్న సదరు ఫోర్జరీ దరఖాస్తులను అధికారులు తక్షణమే రద్దు చేశారు. తద్వారా 50 కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా రక్షించబడింది.

స్థానికుల హర్షం – బీఎన్ఎస్ కింద కేసులు?

ప్రభుత్వ భూమిని కాపాడటంలో కీలక పాత్ర పోషించిన అభిషేక్ ను స్థానికులు అభినందిస్తున్నారు. కేవలం దరఖాస్తులు రద్దు చేయడమే కాకుండా, ఫోర్జరీకి పాల్పడిన వ్యక్తులపై కొత్త చట్టం (దీచీూ) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సర్కారు భూములపై కన్నేస్తే ఊరుకునేది లేదని ఈ సంఘటనతో మరోసారి రుజువైంది.




# ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

కుల్కచర్ల, ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర): అనంతసాగర్ గ్రామ సమీపంలో ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .... తమ పోలీసు సిబ్బంది కుల్కచర్ల మండలం అనంతసాగర్ సమీపంలో మంగళవారం ఉదయం గస్తీ నిర్వహిస్తుండగా ఇసుక ట్రాక్టర్ కనిపించిందని చెప్పారు. ట్రాక్టరును నిలిపి డ్రైవర్ ను వివరాలు అడగగా ఎలాంటి అనుమతి పత్రాలు లేనట్లుగా గుర్తించామన్నారు. దీంతో ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున కుల్కచర్ల ఠాణాకు తరలించినట్లు చెప్పారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమాని మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు.

# తాడిచెర్లలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు...



మల్హర్, ఏప్రిల్ 27 విజన్ ఆంధ్ర... మల్హర్ మండలం తాడిచెర్లలో కొయ్యూర్ ఎస్ఐ రజన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మరంగా వాహన తనిఖీలు జరిగాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, శాంతిభద్రతల కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# బంకుల్లో 'నిల్'... బ్లాక్‌లో 'ఫుల్'

**-ఇది కొరత కాదు,కృత్రిమ సంక్షోభం.**

**-బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు పెట్రోల్,డీజిల్ అమ్మకాలు.**

కొత్తగూడెం ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు కనిపించడం ఇప్పుడు సాధారణ దృశ్యంగా మారింది.వాహనదారులు గంటల తరబడి క్యూల్లో నిలబడి చివరికి ఖాళీ చేతులతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్యోగులు, విద్యార్థులు,అత్యవసర పనులతో బయలుదేరిన ప్రజలు ఇంధనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే ఇదే సమయంలో బ్లాక్ మార్కెట్‌లో పెట్రోల్ అధిక ధరలకు లభిస్తోందన్న ఆరోపణలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది.బంకులలో "నిల్" అంటున్న ఇంధనం బయట ఎలా "ఫుల్"గా దొరుకుతోంది?అనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.ఇది సహజ కొరత కాదని,కొందరు లాభాపేక్షతో సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం అనే అనుమానం బలపడుతోంది.కేన్స్,వాటర్ టిన్నులు,చిన్న డ్రమ్ములలో పెట్రోల్,డీజిల్ నిల్వ చేసి బయట అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసహనాన్ని రేకెత్తిస్తున్నాయి.వాస్తవ అవసరాల కంటే కొందరి అత్యుత్సాహం,నిల్వ దందా వల్లే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.పౌరసరఫరాల శాఖ,పోలీసు శాఖలు సంయుక్తంగా సరఫరా,నిల్వలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెబుతున్నప్పటికీ,నేలస్థాయిలో పరిస్థితులు మాత్రం విరుద్ధంగా కనిపిస్తున్నాయి.ఈ వ్యత్యాసం ప్రజల్లో అనుమానాలను పెంచుతోంది.ఇంధనం అనేది విలాస వస్తువు కాదు.ఇది రైతు నుంచి సాధారణ ఉద్యోగి వరకు అందరి జీవనాధారం.వ్యవసాయ పనులు,రవాణా సేవలు,చిన్న వ్యాపారాలు ఇవన్నీ ఇంధనంపై ఆధారపడి ఉన్నాయి.అలాంటి కీలక వనరును కొందరు అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించడం కేవలం దోపిడీ కాదు సమాజానికి చేసే పెద్ద మోసం.

**ఇప్పటికైనా కఠిన చర్యలు అవసరం..**

క్యాన్లు,డ్రమ్ములలో ఇంధన విక్రయాలను తక్షణమే నిలిపివేసి,పెట్రోల్ బంకుల్లో వాహనాలకు మాత్రమే ఇంధన విక్రయాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి.నిల్వలు,అమ్మకాలపై రోజువారీ పర్యవేక్షణ పెంచాలి బ్లాక్ మార్కెట్ దందాపై ప్రత్యేక దాడులు చేపట్టి బాధ్యులను శిక్షించాలి.ఈ చర్యలు అమలు చేస్తేనే కృత్రిమంగా సృష్టించిన కొరతను అదుపులోకి తేవచ్చు. లేకపోతే "నిల్" బోర్డులు ప్రజల కష్టాలకు ప్రతీకలుగానే మిగిలిపోతాయి.ఇది కేవలం ఇంధన సమస్య కాదు,ప్రజలపై నడుస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా వ్యవస్థ పరీక్ష అని కొంతమంది విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని బంకుల్లో డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడకుండా చూడాలని,వాటికోసం ప్రజలు బ్లాక్ మార్కెట్ ని చూడొద్దని పలువురు కోరుతున్నారు.

# వివాదాస్పద భూమిలో అటవీ శాఖ రెవెన్యూ శాఖ సంయుక్త సర్వే

దౌల్తాబాద్, ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని లింగాయపల్లి తండా, మహమ్మద్ షాపూర్ గ్రామాల శివారులో ఉన్న సర్వే నెంబర్ 147లో భూవివాదంపై అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఈ భూమి విషయంలో రైతులు మరియు అటవీ శాఖ అధికారుల మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు ఈ సర్వే చేపట్టారు. సర్వే సందర్భంగా భూహద్దులను గుర్తిస్తూ, భూమి స్వభావం, పూర్వ రికార్డులు, పటాలు, సర్వే వివరాలను అధికారులు పరిశీలించారు. రైతులు తమ వాదనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అటవీ శాఖ ప్రతినిధులు తమ ఆధారాలను సమర్పించారు. ఇరు వర్గాల వాదనలు విన్న అధికారులు వాస్తవ పరిస్థితులను నమోదు చేసి నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వివాదాస్పద భూమిపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా జాయింట్ సర్వే నిర్వహిస్తున్నామని, అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఐ సేవాలాల్ నాయక్, దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ అధికారి సందీప్, సెక్షన్ అధికారి హైమద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్ వేణు, మండల సర్వేయర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# మర్పల్లి మండలంలో కలెక్టర్ దీపక్ తివారి సుడిగాలి పర్యటన!

**బయోమెట్రిక్ హాజరు ఎక్కడ? ఆసుపత్రి సిబ్బందిపై కలెక్టర్ తీవ్ర అసహనం**

**- బాలికలు కెరీర్‌పై దృష్టి పెట్టాలి: 'మిషన్ వాత్సల్య' సదస్సులో కలెక్టర్ పిలుపు**

**- ఇందిరమ్మ ఇళ్లు, కస్తూరిబా పాఠశాలల క్షేత్రస్థాయి పరిశీలన**

మర్పల్లి, ఏప్రిల్ 28 విజన్ ఆంధ్ర:వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం మర్పల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేయడంతో పాటు, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో ఆయన అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేయడంతో పాటు, సామాజిక అంశాలపై కీలక సూచనలు చేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రి వార్డులు, ల్యాబ్, ఫార్మసీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో బయోమెట్రిక్ (ఆధార్ బేస్డ్) హాజరు నివేదికను అడగగా, సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పడంతో కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "హాజరు రికార్డులు లేకుండా



ఉద్యోగుల జీతాలు ఏ ప్రాతిపదికన చెల్లిస్తున్నారు?" అని అధికారులను నిలదీశారు. ఎక్సరే మిషన్ మరమ్మతులు తక్షణమే చేపట్టాలని, ప్రతిరోజూ గైనకాలజిస్ట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ వాత్సల్య అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బాలికలు చదువుకుని ఆర్థిక స్వతంత్రం సాధించినప్పుడే సమాజంలో గౌరవం, సరైన నిర్ణయాలు తీసుకునే శక్తి లభిస్తుందని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థినుల విద్యా సామర్థ్యాలను, నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణాన్ని తనిఖీ చేశారు. అంతకుముందు కొత్లాపూర్, ఘనాపూర్ గ్రామాల్లో పర్యటించి సబ్ సెంటర్లను పరిశీలించారు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ 9 నుండి 18 ఏళ్ల బాలికలు గర్భాశయ క్యాన్సర్ నివారణకు తప్పనిసరిగా హెచ్ పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని, రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాయామం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పురుషోత్తం, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ అబ్దుల్ రావుఫ్, ఐసీడీఎస్ అధికారులు , పవిత్ర, సీఐ వెంకట్, సూపర్వైజర్లు రిజ్వానా, వైష్ణవి, జయశ్రీ, ఏపీఎం అంజిరెడ్డి, డీసీపీఓ శ్రీకాంత్, ఆంజనేయులు, రాజు నాయక్, లక్ష్మణ్, యశోద, వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్, ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీ అమలు.. ఆడబిడ్డ పెళ్లికి రూ.25 వేలు

చేవెళ్ల,ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం నా బాధ్యతగా భావిస్తున్నానని చేవెళ్ల కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజఆగిరెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో మహిళల పెళ్లి ఖర్చులకు రూ.25 వేలు అందజేస్తానని ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీని ఆమె మంగళవారం నెరవేర్చారు. ఈ మేరకు చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గుడిసె రాములు నివాసంలో ఆయన కుమార్తె వివాహానికి ఖర్చుల కోసం రూ.25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా శైలజఆగిరెడ్డి మాట్లాడుతూ... మా ఊరు, మా వార్డు ఆడబిడ్డ పెళ్లికి చేయూత ఇవ్వడం మరచిపోలేని సందర్భంగా భావిస్తున్నానన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా అమలు చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు అత్తెల్లి రమణారెడ్డి, నరేందర్ రెడ్డి, గుత్తి శేఖర్, బీర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న సిలివేరీ సత్యనారాయణ..

ఇల్లందు , ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పోలీస్ స్టేషన్ నందు ఎస్.కె అబ్దుల్ ఘని ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహించి ఈ మంగళవారం నాడు ఉద్యోగ విరమణ పొందారు. ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ఏ ఎస్ ఐ ఎస్ కె.అబ్దుల్ గని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ ఐతా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ఏ ఎస్ ఐ ఎస్ కె. అబ్దుల్ గని దంపతులను శాలువ కప్పి, పూలమాల వేసి సత్కరించి అభినందనలు తెలుపుతూ వారి శేష జీవితం సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గిన్నారపు.రాజేష్, కాసాని. హరిప్రసాద్ యాదవ్,సత్తాల.హరికృష్ణ, బిపిన్ రాథోడ్,ఇల్లందు మండల యువజన నాయకులు నీలం. రాజశేఖర్,గుదిబండ్ల.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**- పాపిరెడ్డిగూడ అవాజీమియా పడకల్ లో రూ.82 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన.**

**- కే.శే.తాండ్ర వీరేందర్ రెడ్డి చిరకాల కోరిక నెరవేరింది గ్రామస్తుల హర్షం వ్యక్తం.**

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.**

నందిగామ:ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కేశంపేట మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై కేశంపేట మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తోకలిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నదని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, స్థానిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేష్,గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ పోలీస్‌కు కొత్త దిశ: డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం

## అనుభవజ్ఞుడైన ఐపీఎస్ అధికారి చేతుల్లో రాష్ట్ర భద్రత బాధ్యతలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగానికి నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జీఓ నంబర్ 553ను విడుదల చేస్తూ ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు.

యూపీఎస్సీ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక

ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్‌ను, యూపీఎస్సీ నిర్దేశించిన విధానాలకు అనుగుణంగా ఎంప్యానెల్‌మెంట్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం డీజీపీ పదవికి ఎంపిక చేసింది.

అపెక్స్ స్కేల్‌లో నియామకం

డీజీపీగా ఆయనను అపెక్స్ పే స్కేల్ (రూ. 2,25,000 ఫిక్స్‌డ్)లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి రానుంది.

సుదీర్ఘ అనుభవానికి గుర్తింపు

పోలీసు శాఖలో వివిధ కీలక హోదాల్లో పనిచేసిన సీవీ ఆనంద్‌కు విశాల అనుభవం ఉంది. శాంతిభద్రతల పరిరక్షణలో కఠిన నిర్ణయాలు తీసుకునే అధికారిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది.

రాష్ట్ర భద్రతకు కొత్త ఊపు




నూతన డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో, రాష్ట్ర పోలీసింగ్ వ్యవస్థలో మరింత సామర్థ్యం, సమన్వయం పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో పాటు ప్రజలతో మైత్రి పోలీసింగ్‌కు ఆయన ప్రాధాన్యత ఇస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.

శుభాకాంక్షల వెల్లువ

ఆయన నియామకంపై రాజకీయ, పరిపాలనా వర్గాలతో పాటు పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ప్రముఖులు సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న చౌటుకూరు మండల కేంద్రం

చౌటకూర్ ఏప్రిల్ 28( విజన్ ఆంధ్ర) :-చౌటుకూరు మండల కేంద్రం సర్పంచ్ పార్సల రామ్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. గ్రామంలో మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తూ పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ భద్రతను బలోపేతం చేయడానికి 70 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, తాగునీటి సమస్య పరిష్కారానికి 6 బోర్లు త్రవ్వించారు.మౌలిక సదుపాయాల కల్పన

గ్రామంలోని అన్ని వీధుల్లో ఎల్ఈడి బల్బులు అమర్చి రాత్రివేళల్లో ప్రకాశవంతంగా మార్చారు. ప్రధాన కూడళ్లలో నాలుగు హైమాక్స్ వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత భద్రత, సౌకర్యం కల్పించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకున్నారు.

అంగన్వాడి కేంద్రాల ఆధునీకరణ

అంగన్వాడి కేంద్రాలను సరికొత్త రూపంలో అభివృద్ధి చేసి, ప్రతి కేంద్రం వద్ద మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా చిన్నారులు, మహిళలకు శుభ్రమైన వాతావరణం కల్పించారు.చౌటుకూరు మండల కేంద్రం సర్పంచ్ పార్సల రామ్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. గ్రామంలో మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తూ పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ భద్రతను బలోపేతం చేయడానికి 70 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, తాగునీటి సమస్య పరిష్కారానికి 6 బోర్లు త్రవ్వించారు.మౌలిక సదుపాయాల



కల్పన గ్రామంలోని అన్ని వీధుల్లో ఎల్ఈడి బల్బులు అమర్చి రాత్రివేళల్లో ప్రకాశవంతంగా మార్చారు. ప్రధాన కూడళ్లలో నాలుగు హైమాక్స్ వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత భద్రత, సౌకర్యం కల్పించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకున్నారు.

అంగన్వాడి కేంద్రాల ఆధునీకరణ

అంగన్వాడి కేంద్రాలను సరికొత్త రూపంలో అభివృద్ధి చేసి, ప్రతి కేంద్రం వద్ద మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా చిన్నారులు, మహిళలకు శుభ్రమైన వాతావరణం కల్పించారు.

భవిష్యత్ ప్రణాళికలు

ఇంకా గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పలు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. అంతర్గత రహదారులను మెరుగుపరచడం, కాలువల నిర్మాణం, చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రామంలో మొక్కలు నాటడం, పార్కుల అభివృద్ధి వంటి పనులు కూడా చేపట్టారు.

ఆరోగ్యం విద్యా రంగం

గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ కోసం శుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే విద్యా రంగాన్ని ప్రోత్సహిస్తూ పాఠశాలల అభివృద్ధికి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

ఆదర్శ పాలన

ప్రజల సహకారంతో, పారదర్శక పాలనతో ముందుకు సాగుతున్న సర్పంచ్ పార్సల రామ్ రెడ్డి నాయకత్వం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ అభివృద్ధి కార్యక్రమాల వల్ల చౌటుకూరు మండల కేంద్రం ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటూ ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. గ్రామ ప్రజలు ఈ మార్పులను హర్షిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## దుబ్బ తండలో

# చలివేంద్రం ప్రారంభం

### – చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మత్రు నాయక్

కారేపల్లి,ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : దుబ్బతండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని దుబ్బ తండ బస్ స్టాండ్ సెంటర్లో సర్పంచ్ అంగోతు మాత్రు నాయక్ కార్యదర్శి రఘులు ప్రారంభించారు. వేసవి ఎండల దృష్ట్యా, ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ మత్రు నాయక్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతో ఉదన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య లచ్చిరాం,బానోతు శ్రీరాం,మలోతు దకు,నంద,గనేష్,బాబురావు,రవి,రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మహేష్,రవి,హిట్లర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లలో నిర్లక్ష్యం

### - రైతులు ఆవేదన, తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్

అక్కన్నపేట, ఏప్రిల్ 28: విజన్ ఆంధ్ర: వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ రైతుల వద్ద నుంచి వడ్లు కొనుగోలు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటను అమ్ముకోలేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం వడ్లు రవాణా చేసే వాహనాలకు ట్రూ వ్యవస్థను తప్పనిసరి చేసింది. అయితే ఒక ట్రాక్టర్‌కు ట్రూ అమర్చేందుకు సుమారు రూ.3000 వరకు ఖర్చు అవుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అదనంగా, ట్రూ ద్వారా ప్రత్యక్ష ప్రయోజనం లేకపోవడంతో చాలా మంది ట్రాక్టర్ యజమానులు రవాణా సేవలను అందించడానికి ముందుకు రావడం లేదు. దీని ప్రభావంతో వడ్ల కొనుగోలు కేంద్రాలు కేవలం ప్రారంభానికి మాత్రమే పరిమితమై, రైతులు తమ పంటను విక్రయించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో ట్రూ నిబంధనలను పునఃసమీక్షించి, రైతుల వద్ద ఉన్న వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ శాఖ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల నాయకులు కోరారు.

రైతుల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

# బిల్డింగ్ వర్కర్స్ జే ఏ సీ ఆద్వర్యం లో కూలీ రేట్ల పై చర్చ..

### మే డే సందర్భంగా అడ్డాలపై జెండా ఆవిష్కరణలు చేయండి..

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుఅబ్దుల్ నబీ వెల్లడి..



ఇల్లందు, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని స్థానిక సిఐటీయు కార్యాలయం వద్ద బిల్డింగ్ వర్కర్స్ సమస్యలపై జేఏసీ నేతలు సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుఅబ్దుల్ నబీ పాల్గొనిమాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు అసంఘటితరంగ కార్మికులైన బిల్డింగ్ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు కైంకర్యం చేస్తు, వెల్ఫేర్ బోర్డు ను నిర్వీర్యం చేస్తున్నట్లు తెలిపారు. బిల్డింగ్ వర్కర్స్ మే డే సందర్భంగా అడ్డాలపై ఎర్ర జెండా ఎగుర వేయాలని, ఇల్లందు పట్టణం లో ర్యాలీ నిర్వహించాలని పిలుపు నిచ్చారు. మే డే సందర్భంగా రోజు కూలి కొత్త రేట్లు విడుదల చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ టీయూ నుంచి కామ నాగరాజు,వెంకన్న, ఐఎన్టియూసి బత్తుల వెంకటనారాయణ,మస్తాన్, ఎర్ర శ్రీను,తిరుపతయ్య,రామన్న,రాము తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

చౌటకూర్ ఏప్రిల్ 28( విజన్ ఆంధ్ర) :-పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టులో సోమవారం గుర్తుతెలియని గురుదేహం లభ్యమైంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రాజెక్టు వద్దకు వెళ్లిన స్థానికులు నీటిలో తేలియాడుతున్న మృతదేహాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలించారు.వివరాలు తెలియాల్సి ఉంది జోగుపేట సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ మృతుడి వివరాలు ఇంకా తెలియలేదని, ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి గుర్తింపుపై సమాచారం తెలిసిన పుల్కల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.



# బాలికల భద్రత, రక్షణపై అవగాహన - జీపీ, పాలిటెక్నిక్ కాలేజీలో సదస్సులు

కాటారం, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో, పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసులు, సఖీ, భరోసా టీం లు వేర్వేరుగా మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు బాలల భద్రత, రక్షణ, మాదక ద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ల ఫోరం డివిజన్ అధ్యక్షుడు, కాటారం సర్పంచ్ పంతకాని సదవలి హాజరై, ప్రసంగించారు. పిల్లలు చదువులో ముందంజలో ఉండి అనుకున్న లక్ష్యం చేరుకోవాలనీ కోరారు. ఈనాటి బాలబాలికలే రేపు ఈ దేశానికి వెన్నెముక లాంటి వాళ్ళని, పిల్లలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, ఈ వయసులో ఎలాంటి ఆకర్షణకు గురి కాకుండా ఉండాలనీ సూచించారు. తల్లి తండ్రులను గౌరవించాలని కోరారు. ఎంతో కష్టపడి మనల్ని చదివిస్తున్నప్పుడు తల్లితండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా, అనుకున్న లక్ష్యం చేరి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సర్పంచ్ పంతకాని సదవలి ఆకాంక్షించారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక మాట్లాడుతూ పిల్లలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలనీ , హిమోగ్లోబిన్ రక్తం 12.5 శాతం ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అలాగే 14 సంవత్సరాలు నిండిన పిల్లలు సర్వికల్ క్యాన్సర్ రాకుండా చూసుకోవాలని వివరించారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.



ఆరోజు వచ్చి అందరూ ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సఖి సెంటర్ ఇన్చార్జి గాయత్రి మాట్లాడుతూ కిశోర బాలికలు ఎదుగుతున్న వయసు కలిగి ఉంటున్నందున, సమాజంలో ఎలా ఉండాలి, ఎలా ముందుకు వెళ్లాలో సవివరంగా తెలియజేశారు. ఆరోగ్యపరంగా జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండాలని, వీటి వలన మనం చాలా అనారోగ్య పాలవుతామని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏలాంటి పని అయినా చేయవచ్చని హితవు పలికారు. అంతేకాకుండా కిషోర్ బాలికల వయసులో ఎలాంటి ఆకర్షణలకు గురి అవ్వకుండా, వారు లక్ష్య సాధనకు చేరుకోవడానికి కృషి చేయాలని వివరించారు. అనవసరమైన విషయాల పట్ల ఆసక్తి చూపకుండా ఉండాలని ఉద్బోధించారు. ఎవరి పట్లయినా ఎటువంటి ఆపదలు లాంటివి ఎదురైతే ముందుగా బయటకు చెప్పుకోగలగాలని, చెప్పడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని, అలాగే తల్లిదండ్రులతో స్నేహభావంతో ఉంటూ వారికి అన్ని విషయాలు పంచుకుంటూ సమస్యల్లో పడకుండా ఉండాలని సఖీ కేంద్రం ఇంచార్జీ గాయత్రి సమగ్రంగా వివరించారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో అనవసరమైన ఆప్షన్ ఉపయోగిస్తూ సమస్యలలో పడకుండా ఉండి, ఈ వేసవి కాలం సెలవుల్లో వివిధ రకాలైన శారీరక, మానసిక వికాసానికి దోహదపడే రంగాల్లో నైపుణ్యం తీసుకుంటూ, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఆపద సమయంలో హెల్ప్ లైన్ నెంబర్స్ అయినటువంటి 1098,181,100 వాటి గురించి సవివరంగా వివరించారు. అంగన్వాడి సూపర్వైజర్ శివరాణి మాట్లాడుతూ కిశోర బాలికలకు చిరుధాన్యాల పైన అవగాహన, రక్త హీనతను తగ్గించడానికి ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్ ద్వారా అందజేస్తున్న పల్లి పట్టి, బాలామృతం తప్పనిసరి తీసుకొని హిమోగ్లోబిన్ శాతం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథం ఏపిఎం రవికుమార్, సఖి డి హెచ్ ఈ డబ్ల్యూ గాయత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్స్ శివరాణి ,వీణ, ఎండి పర్వీన, ఎమ్మెస్ ప్రెసిడెంట్, మహిళా సంఘం సీసీలు, వివోఏలు, అంగన్వాడీ టీచర్స్, కిషోర్ బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో షీ టీం, భరోసా బృందం విద్యార్థులకు బాలికల రక్షణ, భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ స్మైల్ ముస్కాన్, బాల్యవివాహాలు తదితర అంశాలపై కాటారం ఎస్ ఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.



# పెట్రోల్,డీజిల్ కొరతను నివారించాలి..

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల నిరసన..

ఇల్లందు, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో పెట్రోల్,డీజిల్ కొరతను నివారించాలని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం బుగ్గ వాగు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ప్లే కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎం డి.రాసుద్దీన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్ కృత్రిమ కొరత వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్,డీజిల్ కొరత లేదంటున్న అధికారులు బంకుల వద్ద నోస్టాక్ బోర్డులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.

పెట్రోల్,డీజిల్ కొరతను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.

తక్షణమే పెట్రోల్, డీజిల్ కొరతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పుల శ్రీనివాస్, రావూరి ఉపేందర్రావు, రామిశెట్టి నరసింహారావు, గణపారపు వెంకట నరసయ్య,కొరస రమేష్,తొగర సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మకు బోనాలు

పాపన్నపేట, ఏప్రిల్ 28, విజన్ ఆంధ్ర: యూసుఫ్ పేట గ్రామంలో మంగళవారం నాడు గంగమ్మ తల్లి దేవాలయం భక్తులతో జనసంద్రమైంది. గ్రామసర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ బాబు,వార్డు సభ్యులు ఆలయాన్ని సందర్శించి గ్రామ పురోహితుడు రమేష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంలో యూసుఫ్ పేట ఎప్పుడు ముందు ఉంటుందని, గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గంగమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని అయన అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సాయంత్రం మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన పెట్టుకొని,మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.తల్లిని దర్శించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పులతో వీధులన్ని కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్దలు సభ్యులు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.



# సోషల్ మీడియా ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్ళ,ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): టీనేజ్‌లో గర్భధారణ, ఎలోప్మెంట్ వంటి సమస్యలపై సమాజంలో స్పష్టమైన అవగాహన ఉండాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ" అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఊరెళ్ల, కేసారం, మల్లారెడ్డిగూడ, కందవాడ, మల్కాపూర్, దామరగిద్ద, రామన్నగూడ, ఇబ్రహీంపల్లి, మొండివాగు ప్రాంతాల్లో కార్యక్రమాలు సాగాయి. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్ పర్సన్ సమతా వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్న వయస్సులో తీసుకునే నిర్ణయాలు జీవితంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్త అవసరమని, అపరిచితుల మాటలకు లోనవ్వకూడదని సూచించారు. అమ్మాయిలు తమ భవిష్యత్తును దృష్టిలో



పెట్టుకుని ముందడుగు వేయాలని హితవు పలికారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశం, కౌన్సిలర్లు శైలజఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఏఎస్ఐ వనం శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, అంగన్వాడీ టీచర్లు ఉమారాణి, ప్రవీణ, ఆశా వర్కర్లు, మున్సిపల్ అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలితాల మెరుగుదలకు హాస్టళ్లలో స్టడీ అవర్స్ ప్రారంభం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 28 విద్యార్థుల విద్యా ఫలితాలను మెరుగుపరచడానికి కాలేజీ బాలురు మరియు బాలికల హాస్టళ్లలో స్టడీ అవర్స్‌ను ప్రారంభించిందని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికల హాస్టల్‌లో స్టడీ అవర్స్‌ను కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు బి. స్నేహ పర్యవేక్షిస్తున్నారన్నారు.బాలుర హాస్టల్‌లో ఇంగ్లీష్ విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ ఆర్. రాజు మరియు మెకానికల్ విభాగానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ శ్రీ ఎన్. సంపత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతోందని,ఈ చర్యతో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించగలరన్నారు.



# అన్నారం సీ5 కెనాల్ పక్కన గుర్తుతెలియని మృతిదేహం...!

మహాదేవపూర్ ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర) మహాదేవపూర్ మండల్ అన్నారం గ్రామానికి వెళ్ళు రోడ్డు పక్కనగల సీ5 కెనాల్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు అతని వయసు 45- 50 సంవత్సరం ఉంటుందని, బ్లాక్ టీషర్ట్, వంకాయ కలర్ షార్ట్ వేసుకొని ఉన్నాడు ఇతని వివరాలు తెలిస్తే 8712658115, 8712658137 ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డితెలియ చేసారు



# పాఠశాలలకు వేసవి సెలవులు కాబట్టి పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి కోరిన

## వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక



అక్కన్నపేట ఏప్రిల్ 28 విజన్ ఆంధ్ర లిఈరోజు సిద్దిపేట జిల్లా అక్కన్నపేటలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలని ఆయన పేర్కొన్నారు. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్ళనివ్వద్దు. అవసరమైతే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్ళి ఈత నేర్పించడం చెయ్యలని వారు అన్నారు మోటార్ సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. ఎక్కువ సేపు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారి చేతికి ఇవ్వకూడదు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకుండా మన ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను, పద్ధతులను నేర్పించాలని ఆయన పేర్కొన్నారు మధ్యాహ్న సమయంలో ఆ ో ం బ య ో ం ట ఆ డ ం కో వ డా ని కి వె ళ్ళ కు ం డా చూసుకోవాలి. వేసవిలో ఎండ వేడితో అనేక రకాల సమస్యలు వస్తాయి. అధిక ఎండతో పిల్లలలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం, ఆహారంపై చాలా శ్రద్ధ వహించి వేసవిలో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులను వేడుకున్నారు పిల్లల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని పెంచేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన అన్నారు నేడు విడుదలవుతున్న పదవ తరగతి పరీక్షల్లో విజేతలుగా నిలుస్తున్న విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారులి